

దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



Y. Sreedevi
Proprietor

9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX

NANDINI MEMENTOS

Corporate Gifting & Printing Services

Specialists in Medals*Gift Items*Shalls

E.mail- nandinimementos2@gmail.com

Chikkadpally, Hyderabad 500 020.



సంపుటి : 23 | సంచిక : 136 | ది.2-8-2024 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు లైన్ క్లియర్

● ఏడుగురు సభ్యుల సుప్రీం ధర్మాసనం.. ● ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు ఓకే చెప్పింది.



**న్యూఢిల్లీ,ఆగస్టు 1 (వార్తాప్రభ) :** ఆ ధర్మాసనంలో చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ తో పాటు జస్టిస్ బీఆర్ గవాయి, విక్రమ్ నాథ్, బేలా ఎం త్రివేది, పంకజ్ మిథల్, మనోజ్ మిశ్రా, సతీష్ చంద్ర శర్మ ఆ ధర్మాసనంలో ఉన్నారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తరపున సీనియర్ అడ్వకేట్ కేకే వేణుగోపాల్ వర్గీకరణకు అనుకూలంగా వాదించారు. సుప్రీంకోర్టు ధర్మాసనం ఇవాళ కీలక తీర్పును ఇచ్చింది. ఎస్సీ,ఎస్టీల వర్గీకరణకు ఓకే చెప్పింది. ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఈ కీలక తీర్పును వెలువరించింది. చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ తో పాటు జస్టిస్ బీఆర్ గవాయి, విక్రమ్ నాథ్, బేలా ఎం త్రివేది, పంకజ్ మిథల్, మనోజ్ మిశ్రా, సతీష్ చంద్ర శర్మ ఆ ధర్మాసనంలో ఉన్నారు. 2005లో ఇచ్చిన ఈవీ చెన్నయ్య వర్సెస్ ఏపీ ప్రభుత్వం కేసును కోర్టు కొట్టివేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 341కు వ్యతిరేకంగా వర్గీకరణ ఉన్నట్లు ఆ నాటి తీర్పులో సుప్రీం తెలిపింది. అయితే ఇవాళ ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఆ తీర్పును తోసిపుచ్చింది. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణను జస్టిస్ బేలా త్రివేది వ్యతిరేకించారు. ఉప వర్గీకరణను అనుమతించవచ్చన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణను అమలు చేస్తున్న పంజాబ్, తమిళనాడుతో పాటు ఇతర రాష్ట్రాల చట్టాలను కోర్టు సమర్థించింది. 2006లో పంజాబ్ రూపొందించిన ఎస్సీ, బీసీ రిజర్వేషన్ చట్టాన్ని కూడా కోర్టు సమర్థించింది. రిజర్వేషన్లలో ఉప వర్గీకరణను పంజాబ్ చట్టం చేసింది. కానీ దాన్ని ఆ రాష్ట్ర హైకోర్టు అడ్డుకున్నది. దీంతో పంజాబ్ సర్కారు సుప్రీంను ఆశ్రయించింది. అణగారిన కులాలకు రిజర్వేషన్ కల్పించడాన్ని కేంద్ర సర్కారు సమర్థించుకున్నది. ఉప వర్గీకరణకు అనుకూలంగా ఉన్నట్లు కోర్టుకు ప్రభుత్వం చెప్పింది. కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అడ్వకేట్ కన్ను అగర్వాల్ వాదించారు. పంజాబ్ రాష్ట్రం తరపున అడ్వకేట్ జనరల్ గుర్మిందర్ సింగ్, అడిషనల్ అడ్వకేట్ జనరల్ షాదాన్ ఫరాసత్, అడ్వకేట్ నటాషా మహేశ్వరి వాదించారు. సీనియర్ అడ్వకేట్ శేఖర్ నపేడ, పూర్ణిమా కృష్ణ, ఎంఎస్ ఫిలిప్.. తమిళనాడు తరపున వాదనలు వినిపించారు. హర్యానా తరపున సీనియర్ న్యాయవాదిఅరుణ్ భరద్వాజ్ కోర్టుకు హాజరయ్యారు. సీనియర్ అడ్వకేట్లు గోపాల శంకరనారాయణ, నిదేశ్ గుప్తా, కపిల్ సిబల్, సంజయ్ హెగ్డే, శేఖర్ పడాదే, సల్మాన్ ఖుర్షీద్, విజయ్ హన్సారియా, దామా శేషాద్రి నాయుడు ఉప వర్గీకరణకు అనుకూలంగా వాదించారు. సీనియర్ అడ్వకేట్ మనోజ్ స్వరూప్, అడ్వకేట్ సాకేత్ సింగ్.. ప్రతివాదుల తరపున హాజరై.. ఉప వర్గీకరణకు వ్యతిరేకంగా వాదించారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తరపున సీనియర్ అడ్వకేట్ కేకే వేణుగోపాల్ వర్గీకరణకు అనుకూలంగా వాదించారు. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూత్రా హాజరయ్యారు. ఏపీ సర్కారు తరపున డాక్టర్ ఎస్ మురళీధర్ వాదించారు. కార్యకర్త జీఎం గిరి తరపున అడ్వకేట్ శివం సింగ్ వాదించారు.

## 5,6 తేదీల్లో రాష్ట్ర సచివాలయంలో కలెక్టర్ల సమావేశం



**అమరావతి,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ఈనెల 5,6 తేదీల్లో రెండు రోజుల పాటు రాష్ట్ర సచివాలయం 5వ భవనంలో కలెక్టర్ల సమావేశాన్ని నిర్వహించనున్నట్టు రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా వెల్లండించారు.ఈమేరకు గురువారం రాష్ట్ర సచివాలయంలో సిసిఎల్ఏ జి.జయలక్ష్మితో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సన్నాహక ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. ఈసందర్భంగా సిసోడియా మాట్లాడుతూ ఈనెల 5,6 తేదీల్లో జిల్లా కలక్టర్ల సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని మొదటి రోజు కలక్టర్లతోను,రెండవ రోజు కలక్టర్లు,ఎస్పిలతో కలిసి సంయుక్త సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు.5వతేదీ ఉదయం 10గం.ల నుండి 11 గం.ల వరకూ కలక్టర్ల సమావేశ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.రెండు రోజుల్లోను ఉదయం 10గం.ల నుండి సా.6గం.ల వరకూ కలక్టర్ల సమావేశం ఉంటుందని స్పెషల్ సిఎస్ సిసోడియా పేర్కొన్నారు. జిల్లా కలక్టర్ల సమావేశానికి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారులకు స్పెషల్ సిఎస్ ఆర్పి సిసోడియా ఆదేశాలు జారీ చేశారు.ఈసమావేశానికి హాజరయ్యే కలక్టర్లు,ఎస్పిలకు తగిన రవాణా,వసతి వంటి ఏర్పాట్లు చూడాలని ఎన్టిఆర్ జిల్లా కలక్టర్ సృజనను ఆదేశించారు.అలాగే కలక్టర్ల సమావేశం నిర్వహణకు అవసరమైన వివిధ సహాయ సిబ్బందిని సమకూర్చేందుకు చర్యలు తీసుకోవాలని గుంటూరు జిల్లా కలక్టర్ నాగలక్ష్మిని ఆదేశించారు.అదే విధంగా భద్రత, అగ్నిమాపక సంబంధిత భద్రతా చర్యలను గుంటూరు రేంజి ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి, సచివాలయ ఎస్పిఎఫ్ అధికారులు చూడాలని చెప్పారు. కలక్టర్ల సమావేశానికి సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు,ఉప ముఖ్యమంత్రి, మంత్రి వర్యులు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు,ముఖ్య కార్యదర్శులు, శాఖాధిపతులకు ఆహ్వానాలు పంపే ఏర్పాట్లను సాధారణ పరిపాలన శాఖ చేయాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా చెప్పారు.అదే విధంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఆడియో వీడియో సిస్టమ్,మీడియా కవరేజ్,మినిట్స్ రికార్డు వంటి అంశాలకు సంబంధించి ఐటి అండ్ సి,ప్రణాళిక,ఐ అండ్ పిఆర్,సిఆర్డిఏ విభాగాల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సిసోడియా ఆదేశించారు. ఈసన్నాహక సమావేశంలో సిసిఎల్ఏ జి.జయలక్ష్మి,అదనపు సిసిఎల్ఏ ఎన్.ప్రభాకర్ రెడ్డి,గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి,గుంటూరు జిల్లా కలక్టర్ నాగలక్ష్మి,ఎన్టిఆర్ జిల్లా కలక్టర్ సృజన,ప్రణాళికా శాఖ డైరెక్టర్ ఆర్.రాంబాబు,సిఆర్డిఏ అదనపు కార్యదర్శి శివరామ కృష్ణ,జిఏడి డిప్యూటీ సెక్రటరీ రామసుబ్బయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

## ముచ్చర్లలో స్కిల్ యూనివర్సిటీకి శాశ్వత క్యాంపస్: మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** అతి త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. దీని ద్వారా రాబోయే రోజుల్లో 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పారు. శాసనసభలో 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ' బిల్లును మంత్రి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. "2లక్షల ఉద్యోగాలు కల్పించినా మరో 20 లక్షల మంది ఉపాధి కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. ప్రభుత్వ పరంగా అందరికీ ఉద్యోగాలు కల్పించడం సాధ్యం కాదు. గ్రాడ్యుయేట్లలో పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యాలు కొరవడ్డాయి. వారిలో స్కిల్స్ పెంపుపై పారిశ్రామిక వేత్తలు, వీసీలు, విద్యార్థులతో చర్చించాం. 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ' స్థాపనకు ప్రతిపాదిస్తున్నాం. అన్ని కోర్సులు 50 శాతం ప్రాక్టికల్ కాంపోనెంట్ కలిగి ఉంటాయి. నైపుణ్యాలు, ఉపాధి అంతరాల పరిష్కారం కోసం ప్రత్యేక సంస్థ ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నాం. స్కిల్ యూనివర్సిటీ ఉపాధి కల్పిస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వృద్ధిని పెంచుతుంది. రాష్ట్రంలో మరిన్ని పరిశ్రమల స్థాపనకు ఊతమిస్తుంది. 2024-25 సంవత్సరంలో 2వేల మంది విద్యార్థులకు.. వచ్చే ఏడాది 10వేల మందికి శిక్షణ ఇస్తాం. ముచ్చర్లలో స్కిల్ వర్సిటీ కోసం శాశ్వత క్యాంపస్ ఏర్పాటు చేయబోతున్నాం" అని మంత్రి తెలిపారు.

## అన్ని వర్గాల సంక్షేమాభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది

● పెన్షన్లు పంపిణీ చేసిన సీఎం నారా చంద్రబాబు నాయుడు

● గుండుమలలో పెన్షన్ దారుల పరవశం







**పుట్టపర్తి,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమాభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. గురువారం శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి మడకశిర మండలంలోని గుండుమలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథక నగదును లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారుల కుటుంబ ఆర్థిక పరిస్థితులపై ఆరా తీశారు. ముఖ్యమంత్రిగా తొలిసారి శ్రీ సత్యసాయి జిల్లా కు వచ్చిన నారా చంద్రబాబు నాయుడు కు గుండుమలలో కార్యకర్తలు,అభిమానులు, మహిళలు ఘనస్వాగతం పలికారు. ముందుగా గుండుమలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమంలో భాగంగా ఓబులమ్మ కు వితంతు పెన్షన్,పులమాసి రామన్న కు వృద్ధాప్య పెన్షన్ను స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారికి అందజేశారు. పెన్షన్ దారుల కష్టాలు విన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రామన్న కు భూమితో పాట, వారి బిడ్డలకు ఉపాధి కూడా కల్పిస్తామని,ఓబులమ్మ కు ఇల్లు కూడా కట్టించి ఇస్తామని జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. గుండుమల గ్రామ ప్రజలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు. అంతకుముందు గురువారం నంద్యాల జిల్లా పర్యటన ముగించుకొని శ్రీశైలం సున్నిపెంట నుంచి హెలికాప్టర్ లో బయలు దేరి మధ్యాహ్నం 3.45 గం..గుండుమల ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల హెలిపాడ్ చేరుకున్నారు.అక్కడ నుంచి రోడ్ మార్గాన గుండుమల గ్రామానికి చేరుకున్నారు. 4.05 గంటలకు గుండుమలలోని ఓబులమ్మ ఇంటి వద్ద కు చేరుకొని వితంతు పింఛను పంపిణి చేశారు. తదనంతరం పులమాసి రామన్న ఇంటికి వద్దకు చేరుకొని వృద్ధాప్య పింఛన్లు పంపిణీ చేసిన అనంతరం మల్బరి ప్లాంటేషన్ షెడ్ ను సందర్శించి పట్టు రైతుతో మాట్లాడారు.అనంతరం గుండుమలలో వడిసలమ్మ, కరియమ్మ దేవి దేవాలయాలను సందర్శించారు.గ్రామస్తులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గుండుమల నుంచి బయలు దేరి పుట్టపర్తి సత్యసాయి విమానాశ్రయం చేరుకుని ప్రత్యేక విమానంలో విజయవాడ బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ,హిందూపూర్ ఎంపీ బి కే పార్థసారథి,మడకశిర ఎమ్మెల్యే ఏం.ఎస్ రాజు, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు,గుండుమల మాజీ ఎమ్మెల్యే తిప్పే స్వామి,జిల్లా కలెక్టర్ చేతన్, సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, పుట్టపర్తి ఆర్డిఓ సౌభాగ్య లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ నోటిఫికేషన్లలోనూ వర్గీకరణ అమలు : సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన



**హైదరాబాద్,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ, మాదిగ ఉపకులాల యువకులు 27 ఏళ్లుగా పోరాటం చేశారని తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి అన్నారు. వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో శాసనసభలో సీఎం కీలక ప్రకటన చేశారు. ఇప్పుడు ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలోనూ వర్గీకరణను అమలు చేసేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. "వర్గీకరణ కోసం గతంలో ఇదే శాసనసభలో వాయిదా తీర్మానం ఇచ్చాం. అప్పుడు నాతో పాటు సంపత్కుమార్ను సభ నుంచి బహిష్కరించారు. గత ప్రభుత్వం ఏబీసీడీ వర్గీకరణ అంశంపై ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తామని చెప్పింది. అలా తీసుకెళ్లకుండా మాదిగ సోదరులను మోసం చేశారు. డిసెంబర్ 3, 2023న ప్రజాప్రభుత్వం బాధ్యత తీసుకున్న తర్వాత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచన మేరకు మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో శాసనసభ్యులు, అడ్వొకేట్ జనరల్ (ఏజీ)ను దిల్లీకి పంపించాం. న్యాయకోవిదులతో చర్చించి వర్గీకరణపై సుప్రీంకోర్టులో బలమైన వాదనను కాంగ్రెస్ ప్రభుత్వం వినిపించింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణకు అనుకూలమైన తీర్పు ఇచ్చింది. సుప్రీం రాజ్యాంగ ధర్మాసనానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. దేశంలోనే అందరికంటే ముందు భాగాన నిలబడి ఏబీసీడీ వర్గీకరణ చేసే బాధ్యతను తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటుంది. ఇప్పుడు ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలోనూ వర్గీకరణను అమలు చేస్తాం. దీనికి అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకొచ్చి మాదిగ సోదరులకు న్యాయం చేస్తాం. మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణకు సంపూర్ణంగా సహకరించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేస్తున్నాను" అని సీఎం కోరారు.

## శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద ప్రవాహం.. 10 గేట్లు ఎత్తివేత



**శ్రీశైలం,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** శ్రీశైలం జలాశయానికి క్రమంగా వరద ప్రవాహం పెరుగుతోంది. దీంతో 10 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. స్పిల్‌వే ద్వారా 3,17,940 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. ఎగువ ప్రాంతాలైన జూరాల, సుంకేసుల నుంచి 3,42,026 వరద నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 884.50 అడుగులుగా నమోదైంది. గరిష్ట నీటి నిల్వ సామర్థ్యం 215.807 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటి నిల్వ 212.9197 టీఎంసీలు ఉంది. శ్రీశైలం కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 60 వేల క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్‌కు 25 వేల క్యూసెక్కులు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 1,600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

## అడ్డగోలు జి.ఓ లతో సాక్షి మీడియాకి రూ.403 కోట్ల లబ్ది

● గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెన్షన్ పెంపునకు 5 సంవత్సరాలు పడితే, తాము 10 రోజుల్లో పెంచాం - మంత్రి కొలుసు పార్థసారథి







**ఏలూరు/నూజివీడు,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** అడ్డగోలు జిఓ లతో సాక్షి మీడియా కి గత ప్రభుత్వం 403 కోట్ల రూపాయలు ప్రకటనల పేరుతో లబ్ది చేకూర్చారని, ఇటువంటి ఆర్థిక అవకతవకల కారణంగా రాష్ట్రం ఎంతో నష్టపోయిందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు గృహ నిర్మాణం శాఖామంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. నూజివీడు మండలం అన్నవరం గ్రామంలో గురువారం ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ గత ప్రభుత్వం అడ్డగోలు జి.ఓ ని తీసుకువచ్చి సాక్షి మీడియా కి 403 కోట్ల రూపాయలు, మిగిలిన అన్ని పత్రికలకు కలిపి 488 కోట్ల రూపాయలు ప్రకటనల రూపంలో ఇచ్చారన్నారు. గత ప్రభుత్వం చేసిన బాధ్యతారాహిత్య పాలన కారణంగా రాష్ట్రం అభివృద్ధిలో మరో 15 సంవత్సరాలు వెనుకపడిపోయిందన్నారు. ఇటువంటి పరిస్థితిలో రాష్ట్రాభివృద్ధి గాడిలో పెట్టేందుకు సమర్థుడైన నాయకుడిగా చంద్రబాబునాయుడు ని ప్రజలు గుర్తించి తమ పార్టీకి చారిత్రాత్మక విజయాన్ని అందించారన్నారు. ప్రజలు తమపై పెట్టిన నమ్మకాన్ని బాధ్యతగా భావించి ప్రజా క్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రజలు తమ భుజస్కందాలపై ఉంచిన బాధ్యతతో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నిజం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తామని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం 11 లక్షల కోట్ల రూపాయల అప్పులతో రాష్ట్రాన్ని నాశనం చేసిందని, 2. 70 లక్షల కోట్లు సంక్షేమానికి ఖర్చుచేశామని చెప్పినప్పటికీ, మిగిలిన 8 లక్షల కోట్ల రూపాయలు ఏమయ్యాయో తెలియదన్నారు. రాష్ట్రంలో గత 5 సంవత్సరాలలో జరిగిన ఆర్థిక అరాచకానికి సంబంధించి సాక్ష్యాలతో సహా ముఖ్యమంత్రి శ్వేతపత్రాలు విడుదల చేశారన్నారు. వాటిల్లో ఏమైనా అబద్దాలు ఉంటె రుజువులతో వచ్చి నిరూపించుకోకుండా మాజీ ముఖ్యమంత్రి జగన్ అర్థం లేని విమర్శలు చేస్తున్నారని, ఐనప్పటికి రాష్ట్రాభివృద్ధికి సహకరించమని ప్రతిపక్షాన్ని కోరామని, ప్రభుత్వంపై బురద చల్లడమే పనిగా ప్రతిపక్షం పెట్టుకుందన్నారు.

**65 లక్షల మందికి ప్రతీ నెలా 2712 కోట్ల రూపాయల పెన్షన్ పంపిణీ :** రాష్ట్రంలోని 65 లక్షల మందికి ప్రతీ నెల 2712 కోట్ల రూపాయలను ఎన్టీఆర్ భరోసా పెన్షన్లుగా పంపిణీ చేస్తున్నారమన్నారు. గత ప్రభుత్వానికి పేదలకు పెన్షన్ ను 2 వేల నుండి 3 వేల రూపాయలకు పెంచడానికి 5 సంవత్సరాల సమయం పడితే తమ ప్రభుత్వం 10 రోజుల్లోనే 3 వేల నుండి 4 వేల రూపాయలకు పెంచమని, 3 నెలల బకాయిలను కూడా అందించామన్నారు. ఎన్నికలకు ముందు రాష్ట్రంలో వాలంటీర్లు మొత్తం ప్రపంచంగా చిత్రీకరించి పెన్షనర్లకు పెన్షన్ అందించకుండా ఎన్నో ఇబ్బందులు పెట్టారన్నారు. చిత్తశుద్ధితో పనిచేస్తే ఏదైనా చేయగలమని రాష్ట్రంలోని ఉద్యోగులు నిరూపించారని, పెన్షనర్లకు ఒక్కరోజులోనే 98 శాతం వరకు పెన్షన్లు అందించారని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు 4 వేల రూపాయలకు పెంచమని, 16, 700 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించామని, యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణా కేంద్రాల ఏర్పాటు చేస్తున్నామని, అన్నా కేంటీన్లను ఆగష్టు, 15వ తేదీన ప్రారంబిస్తున్నామన్నారు. మంత్రి వెంట జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, ఆర్డీఓ వై. భవానీశంకరి, డివిజినల్ పంచాయతీ అధికారి సుందరి, వివిధ శాఖల అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

## 20 ఏండ్ల పోరాటానికి దక్కిన ఫలితం - మంద కృష్ణ

**హైదరాబాద్,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** 20 ఏండ్ల పోరాటానికి ఫలితం దక్కిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుందని 2004లోనే చెప్పానన్నారు. అధర్మం తాత్కాలికమైనని వెల్లడించారు. వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకే ఉందని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. ఎస్సీ వర్గీకరణపై సీజేఐ చంద్రచూడ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం 6:1 తేడాతో తీర్పువెలువరించింది. ఈ నేపథ్యంలో ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ విజయం కోసమే 30 ఏండ్లుగా పోరాటం చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో చాలా మంది తమ ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ఉద్యమాలను దెబ్బతీసే కుట్రలు ఎన్నో జరిగాయని విమర్శించారు. అయినా సహనం కోల్పోకుండా పట్టుదలతో పోరాటం చేసి విజయం సాధించామని తెలిపారు. 1994లో ప్రకాశం జిల్లా ఈదుమూడిలో వర్గీకరణ ఉద్యమాన్ని ప్రారంభించామన్నారు. జాతికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేందుకు పోరాడామన్నారు. న్యాయం కోసం ఎమ్మార్పీఎస్కు అండగా నిలిచిన వారందరికీ ఈ విజయం అంకితం ఇస్తున్నామన్నారు.

### దస్తావేజు పోయినది

విజయవాడ అర్బన్, సత్యనారాయణపురం, శ్రీనగర్ కాలనీ, డోరు నెం.21-10-51ఎ కాపురస్తులు భూమా వెంకటేశ్వర్లు గారి కుమారుడు భూమా సుబ్రహ్మణ్యం అను నేను మా తాతగారైన భూమా సుబ్బయ్య గారికి చెందిన విజయవాడ సబ్‌రిజిస్ట్రారు కార్యాలయంలో 1వ పుస్తకం, 595 వాల్యూం, 396 ల 398 పుటలలో నెం.190/1940రుగా రిజిష్ట్రీ కాబడిన విక్రయ దస్తావేజును విజయవాడ, గాంధీనగర్ సబ్‌రిజిస్ట్రారు కార్యాలయం ఎదురుగా జిరాక్సు తీసుకొనుటకు వచ్చిన సందర్భములో కవరులో ఉంచిన ఒరిజినల్ దస్తావేజు ది.27-07-2024వ తేదీన జారి పడిపోయినది. వెంటనే పరిసర ప్రాంతంలో వెదకిననూ యిప్పటివరకు దొరకలేదు. కావున సదరు దస్తావేజును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు, లావాదేవీలు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ దస్తావేజు దొరికిన యెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని తెలియజేయడమైనది. సదరు దస్తావేజును ఎవరికినీ తాకట్టు పెట్టుటగానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగి యుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.9000430184

### దస్తావేజు పోయినది

విజయవాడ అర్బన్, మొగల్‌రాజ్‌పురం, సంధిరెడ్డి లక్ష్మీనారాయణ వీధి, బ్యాంక్ కాలనీ, డోరు.నెం.60-11-4/ఏరు కాపురస్తురాలు నల్లూరి నాగ కుమార్ గారి కుమార్తె నల్లూరి భవ్య సాయి అను నేను ది.27-07-2024వ తేదీన కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, గుంటుపల్లి గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన గుంటుపల్లి గ్రామ ఆర్.యస్.నెం. 231/1(పి), 2(పి), 4(పి), 232/4 (పి), 6(పి), 234/2,3,4,5(పి) ర్లు దాఖలా య.11-3275ట్లు భూమిని ప్లాట్లుగా విభజించగా వి.జి.టి.యం. ఉడా విజయవాడ వారి లేఅవుట్ నెం.21/2011రు దాఖలా ప్లాటు నెం. 71రు దాఖలా చ.గ.300 స్థిరాస్తికి సంబంధించి ఇబ్రహీంపట్నం రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిష్ట్రీ కాబడిన ఒరిజినల్ లింక్ విక్రయ దస్తావేజు నెం.5665/2014రు దస్తావేజును తీసుకొని అజిత్‌సింగ్‌నగర్‌లో జిరాక్సు తీసుకొనుటకు వచ్చిన సందర్భములో కవరులో ఉంచిన ఒరిజినల్ లింకు దస్తావేజు కనపడలేదు. వెంటనే పరిసర ప్రాంతంలో వెదకిననూ యిప్పటీవరకు దొరకలేదు. కావున సదరు లింకు దస్తావేజులను ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు, లావాదేవీలు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ లింకు దస్తావేజు దొరికిన యెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని తెలియజేయడమైనది. సదరు లింకు దస్తావేజులను ఎవరికినీ తాకట్టు పెట్టుటగానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగి యుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.9885002391, 9063999721

**వార్తాప్రభ - పంచాంగం**

**2-8-2024 శుక్రవారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం, ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : త్రయోదశి 15.27 వరకు
నక్షత్రం : ఆరుద్ర 10.58 వరకు
వర్జ్యం : ను. 3.52 - 5.29 వరకు
దుర్ముహూర్తం : 15.36 నుండి 17.12 వరకు
రాహుకాలం : 10.46 - 12.22 వరకు
మంచి సమయం : ఏమిలేదు
సూర్యోదయం : 5.44కి
సూర్యాస్తమయం : 6.35కి






## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు పెండింగులో ఉన్న కొన్ని పనులు ఈ సాయంత్రం పూర్తి చేసే అవకాశం ఉంది. మీ వ్యాపారంలో చేదును తీపిగా మార్చే కళను నేర్చుకోవాలి. అప్పుడే మీ వ్యాపార వేగాన్ని పెంచుకోగలరు.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా ప్రశాంతంగా గడుపుతారు. రాజకీయ రంగంలో ఉండే వారు చేసే ప్రయత్నాలన్నింట్లో మంచి విజయం సాధిస్తారు. కొత్త ఒప్పందాల ద్వారా పదవులు, ప్రతిష్టలు పెరుగుతాయి.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు చాలా విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. మీ విలువైన వస్తువులు దొంగిలించబడే అవకాశం ఉంటుంది. మీ పిల్లలు ఏదైనా పోటీ పరీక్షల్లో విజయం సాధించొచ్చు. ఈ రాత్రి మీరు కొన్ని శుభ కార్యాలలో పాల్గొనే అవకాశాన్ని పొందుతారు.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు స్థిర, చర ఆస్తులను పెంచుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేస్తారు. జీవనోపాధి విషయంలో కూడా మీకు పురోగతి లభిస్తుంది. సమాజంలో మీకు గౌరవ, మర్యాదలు పెరుగుతాయి.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు స్నేహితుల సలహాతో వ్యాపారంలో మంచి లాభాలను పొందుతారు. మీ మాటతీరులో మాధుర్యంతో అందరినీ ఆకట్టుకుంటారు. ఉద్యోగులు ఈరోజు ప్రమోషన్ కూడా పొందొచ్చు.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉద్యోగులు తాము చేసే ప్రయత్నాల్లో మంచి విజయాలు సాధిస్తారు. వ్యాపారులకు మంచి లాభాలొచ్చే అవకాశం ఉంది. మీ ఆర్థిక పరిస్థితి కూడా బలంగా ఉంటుంది.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో కుటుంబ సభ్యులందరిలో ఆనందం పెరుగుతుంది. చాలా రోజులుగా ఉన్న ఆర్థిక సమస్యకు ఈరోజు పరిష్కారం లభిస్తుంది. మీ కుటుంబాన్ని సమీపంలోని లేదా చాలా దూరం పర్యటనకు తీసుకెళ్లొచ్చు.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు పని విషయంలో కొంత గందరగోళం ఉండొచ్చు. ఈరోజు శ్రామిక వ్యక్తుల పనిలో పెరుగుదల ఉండొచ్చు. కానీ చింతించకండి ఎందుకంటే కష్టపడి, నిజాయితీతో వారు సాయంత్రం నాటికి అన్ని పనులను పూర్తి చేస్తారు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తమ ప్రత్యర్థుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. వారు మీ వెంటే ఉండే మీకు వెన్నుపోటు పొడిచే అవకాశం ఉంటుంది. ఈరోజు సాయంత్రం నుండి రాత్రి వరకు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనే అవకాశం మీకు లభిస్తుంది.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కుటుంబ జీవితంలో విజయవంతంగా గడుపుతారు. ఆర్థిక పరంగా మెరుగైన ఫలితాలను పొందుతారు. జీవనోపాధి రంగంలో కొనసాగిస్తున్న ప్రయత్నాలలో కూడా విజయం సాధిస్తారు.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఆరోగ్య పరంగా కొన్ని ఇబ్బందులు ఎదురుకావొచ్చు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలి. మీ ఆహారపు అలవాట్లపై శ్రద్ధ వహించాలి. మీరు సంయమనం, వివేకం చూపకపోతే, ఈరోజు మీకు సన్నిహితంగా ఉన్న వారితో విభేదాలు వచ్చే అవకాశం ఉంది.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు పిల్లల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఈ సాయంత్రం మీ విలువైన వస్తువులు దొంగిలించబడొచ్చు. కాబట్టి అప్రమత్తంగా ఉండండి. మీ బంధువులతో లావాదేవీల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి.









## తల్లిపాలు అమృత తుల్యం: కలెక్టరు మహేష్



**అమలాపురం,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** తల్లిపాలు అమృత తుల్యమని వాటి విశిష్టత ను వివరిస్తూ ఏటా ఆగస్టు 1 నుంచి 7 వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల గోడపత్రికను జిల్లా కలెక్టరు చాంబర్ నందు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవజాత శిశువుల సరైన అభివృద్ధికి తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యమన్నారు.తల్లిపాలు పట్టడం వల్ల బిడ్డ శ్రేయస్సుకు ఉపకారం తల్లికి ప్రయోజనాలు అధికమన్నారు. ఉద్యోగినులైన తల్లులు ఉద్యోగం చేసుకుంటూ తమ పిల్లలకు తల్లిపాలు కొనసాగించడం ఒక సవాలుగా ఉంటోందని గృహిణిగా, ఉద్యోగినిగా జంట కార్య క్రమాలను సమతుల్యం చేసుకో వాలని తెలిపారు. ఈ సంవత్సరం వారోత్స వాలలో ప్రధానంగా ప్రసూతి ప్రయోజనాలపై కూడా చర్చింపబడు తుందన్నారు. ఉద్యోగులైన తల్లిదండ్రులు తమ పిల్లలకు తల్లిపాలు కొనసాగించేందుకు సహకరించాలన్నారు. తల్లిపాల సంస్కృతి పరిరక్షణకు ప్రభుత్వం పౌర సమాజం తీసుకోవాల్సిన చర్యల గురించి విపులంగా ఈ వారోత్సవాలలో వివరించడం జరుగుతోందన్నారు.పిల్లలు ఆరోగ్య వంతులుగా పెరిగి అభివృద్ధి చెంద డానికి బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు పట్టించాలన్నారు. మొద టి ఆరు నెలల వయస్సు వరకు తల్లిపాలు మాత్రమే ఇప్పించడం, ఆరు నెలల మీదట అనువైన కుటుంబ ఆహారం అదనంగా ప్రారంభించి, తల్లి పాలు రెండు సంవత్సరాల వయస్సు వరకు వీలై నంత ఎక్కువ కాలం ఇప్పిం చడం చేయాలన్నారు.తల్లి పాల శ్రేష్టతను విశిష్టతను తెలిపేందుకు ఈ వారోత్సవాలు కొనసాగిస్తున్నారన్నారు.తల్లుల్లో అవగాహన పెంచాలన్న ఉద్దేశంతో, తొలి గంటలో బిడ్డకు ఇచ్చే పాలు బిడ్డకు జీవ రక్షా బిందువులని టీకాలతో సమానమన్నారు.తల్లుల్లో అవగాహన లేకపోవడం వల్ల డబ్బా పాలు ఇస్తున్నారన్నారు.. తల్లి పాలు ముద్దు- డబ్బా పాలు వద్దు అన్న నినాదంతో ముందుకు సాగాలన్నారు శిశు మరణాలు తగ్గాలంటే తల్లి పాలు ఆరు నెలల పాటు నిరంతరాయంగా బిడ్డకు తల్లిపాలనే పట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సత్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదరికం లేని సమాజమే ప్రభుత్వ లక్ష్యం..!

● సామాజిక పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే మండలి..



**కోడూరు, ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ఆంధ్ర రాష్ట్రంలో పేదరికం లేని సమాజంగా తీర్చిదిద్దటమే ప్రభుత్వ లక్ష్యమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. గురువారం కోడూరులో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనారోగ్యంతో బాధపడు తూ మంచాన ఉన్న దివ్యాంగుల వేమూరి కృష్ణకుమారి, గొర్ల అమ్మారావు, యార్లగడ్డ శేషగిరిరావు, భీమవరపు విలియం, పెద్ది చరాబంది రాజు ల ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసుకొని 15వేల రూపాయల అనారోగ్యంతో పింఛన్ నేరుగా లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నెరవేర్చి పేదరిక నిర్మూలన కృషి చేస్తున్న ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వమని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్ శ్రీనివాసరావు, ఎంఈఓ రామదాసు, శ్రీనివాస రావు, పంచాయతీ కార్యదర్శులవర్తి సుబ్రహ్మణ్యం, సచివాలయ సిబ్బంది, స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

## తల్లిపాలు అవశ్యకత పై అవగాహన



**కాకినాడ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు సందర్భంగా సుషెన హెల్త్ ఫౌండేషన్, ధాత్రి మదర్ మిల్క్ బ్యాంకు వారి ఆధ్వర్యంలో కాకినాడ జీజీహెచ్ లో తల్లిపాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐ సి డి ఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఏ.ప్రవీణ మాట్లాడుతూ ఈనెల 1 నుండి 7వ తేదీ వరకు నిర్దేశించిన కార్యక్రమాలు ప్రకారం ఐసిడిఎస్ సిబ్బంది తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని కోరారు. అదేవిధంగా డెలివరీ అనంతరం తల్లులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అంతరం కాకినాడ అర్బన్ సిడిపిఓ ఏ.జ్యోతి జీజీ హెచ్ లో గల వార్డుల్లో ఉన్న తల్లుల వద్దకు వెళ్లి తల్లిపాలు ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మిల్క్ బ్యాంకు మేనేజర్ శివ మాధవ్, జిల్లా బాలల రక్షణ అధికారి వెంకట్ ,సూపర్వైజర్ లు కె.దయామణి, కెఎస్.అరుణ శ్రీ, బి.ప్రభావతి, ఆర్ ఎం సి మెడికల్ విద్యార్థులు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ సేవలు అభినందనీయం



**కాకినాడ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి నందు మల్లాడి రామారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు వాలంటీరు సుంకర రాంప్రసాద్ అందిస్తున్న సేవలు అభినందనీయమని జనసేన పార్టీ జనరల్ సెక్రెటరీ కొణిదల నాగబాబు అన్నారు. జనసేన నాయకులు, ట్రస్టు చైర్మన్ డాక్టర్ మల్లాడి రాజేంద్ర ప్రసాద్ సుంకర రామప్రసాద్ ను నియమించి రోగులకు మెరుగైన సేవలు అందిస్తున్న సంగతి తెలిసిందే.పిఠాపురం విచ్చేసిన నాగబాబును ట్రస్టు చైర్మన్ రాజేంద్రప్రసాద్, వలంటీర్ రామప్రసాద్ లు మర్యాదపూర్వకంగా కలిశారు.తమ ట్రస్టు ద్వారా ప్రభుత్వ ఆసుపత్రి నందు కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలకు వైద్య సహాయం కొరకు అందుబాటులో ఉండేటట్లు తమ సొంత ఖర్చులతో వాలంటీర్ ను నియమించడం జరిగిందని , 24 గంటలు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నట్లు నాగబాబుకి వివరించారు.ట్రస్టు సేవా కార్యక్రమాలను నాగబాబు అభినందించారు.

## పిఠాపురం నియోజవర్గంలో సామాజిక పెన్షన్లు పంపిణీ..



**పిఠాపురం,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** పిఠాపురం మండలం చిత్రాడ గ్రామంలో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు, ఎమ్మెల్సీ హరిప్రసాద్ విచ్చేశారు. చిత్రాడ గ్రామం లో నేరుగా లబ్ధిదారుకు వెళ్లి పింఛన్ల పం పిణీ కార్యక్రమంలో నాగబాబు హరిప్రసా ద్ పాల్గొన్నారు. లబ్ధిదారుల వద్ద నుంచి పింఛన్లు పంపిణీ తీరుపై అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిత్రాడ గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా ఉండడంతో పంచాయతీ అధికారులకు తక్షణం పారిశుధ్య పనులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ పింఛన్లు పంపిణీ మొదటి రోజే 99 శాతం మేర పూర్తి చేస్తున్నామని రానున్న రోజుల్లో 100% మొదటి రోజే పంపిణీకి చర్యలు చేపడుతున్నామని తెలియజేశారు.ఎమ్మెల్సీ హరిప్రసాద్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది పింఛన్లు పంపిణీలో సమర్థవంతంగా పూర్తి చేస్తున్నారని ఎవరైనా పింఛన్దారులు ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం ఉంటే అధికారులకు తెలియజేస్తే అక్కడికి వెళ్లి పింఛన్ అందజేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పిఠాపురం ఇంచార్జ్ మారెడ్డి శ్రీనివాసరావు కురుమల్ల రాంబాబు, కడారి తమ్మయ్య నాయుడు, వూట నాని బాబు, తుమ్మలపల్లి రమేష్ పిఠాపురం నియోజవర్గ జనసేన పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెన్షన్ కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి శ్రీ దుర్గ



**కోడూరు,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా కోడూరు మండల పరిధిలోని లింగారెడ్డి పాలెం గ్రామంలో ఉదయాన్నే ఐదు గంటల నుండి పింఛన్లు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు గ్రామంలో జరుగుతున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి శ్రీ దుర్గా పాల్గొని లబ్ధిదారులు ఇళ్ల వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. వెల్ఫేర్ అసిస్టెంట్ గంగాభవాని పాల్గొన్నారు.

## సంక్షేమంతో కూడిన అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం...

● ఇంటి దగ్గరకే రూ.4 వేల పెన్షన్ ● కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి"



**కాకినాడ రూరల్,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ప్రతి అవ్వా తాతకు ఇంటి దగ్గరకే రూ.4 వేల పెన్షన్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు పంపించాడని, సంక్షేమంతో కూడిన అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని నియోజక వర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి అన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ కార్యక్రమాన్ని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి, కో ఆర్డినేటర్,టీడీపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి నియోజక వర్గంలోని వలసపాకల,వాకలపూడి, రాయుడు పాలెం, గైగోలుపాడు, ఏపీఎస్పీ, పి.వెంకటాపురం, నేమం( గుత్తులవారి పాలెం), పెనుమర్తి తదితర గ్రామాల్లో టిడిపి శ్రేణులతో కలిసి పింఛనుదారులకు పింఛను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సమాజంలోని అన్ని విభాగాల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సమాజంలోని పేద, బలహీన వర్గాల కష్టాలను, వృద్ధులు, బలహీనులు, వితంతువులు, వైకల్యం ఉన్నవారి కష్టాలను తీర్చడానికి, గౌరవప్రదమైన జీవితాన్ని పొందేందుకు ఒక ప్రధాన సంక్షేమం గా ఎన్టీఆర్ భరోసా పింఛను కార్యక్రమం నిలిచిందన్నారు. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించేందుకు, ఆర్థిక పరిస్థితులు సవాలుగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛను లబ్ధిదారులకు అందిస్తున్నారని కొనియాడారు. వృద్ధాప్య, వితంతు, చేనేత, మత్స్యకార, కల్లుగీత, ఒంటరి మహిళ, సంప్రదాయ చెప్పులు కుట్టేవారు, ట్రాన్స్ జెండర్స్,డప్పు కళాకారులకు,కళాకారులకు గతంలో 3వేలు ఇచ్చేవారన్నారు.దానికి అదనంగా వెయ్యి పెంచి 4వేల రూపాయలు అందిస్తున్నామని ,దివ్యాంగులకు, కుష్టు వ్యాధిగ్రస్తులు కు గతంలో 3వేలు ఇచ్చే వారని దానిని 6వేల కు పెంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా దీర్ఘకాల రోగస్తులకు గతంలో 5వేలు ఉంటే నేడు రూ.15వేల కు పెంచడం జరిగిందన్నారు. అదే విధంగా కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ అవసరం పడిన వారికి గతంలో 5వేలు ఇవ్వగా కూటమి ప్రభుత్వంలో రూ.10వేలకు కు పెంచి ఇస్తున్నారని తెలిపారు.కాకినాడ రూరల్ మండలం లో వివిధ పింఛన్లకు సంబంధించి 18,294 మందికి పింఛన్లు అందించడం జరుగుతుందని ఇందుకు రూ.7,65,45,500 వెచ్చిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, టిడిపి , జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కౌన్సిల్లో ప్రశ్నించడమే నేరంలా ఉంది

● అనుచిత వ్యాఖ్యలకు కటకం క్షమాపణ చెప్పాలి
● పాత్రికేయుల సమావేశంలో జనసేన కౌన్సిలర్ పావని డిమాండ్



**పెడన,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** కౌన్సిల్ సమావేశంలో తాను అధికార పక్షాన్ని ప్రశ్నించడమే నేరంలా ఉందని జనసేన కౌన్సిలర్ మట్టా శివపావని ఆవేదన చెందారు. గురువారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో మట్టా పావని ని ఉద్దేశించి కౌన్సిలర్ కటకం ప్రసాద్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆమె గురువారం నాడుకాపుల వీధిలో జనసేన టిడిపి నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించి కటకం వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కొంతకాలంగా తాను కౌన్సిల్లో అధికార పక్షాన్ని నిలదీస్తున్నందుకే తనను కావాలనే ఆయన అవమానిస్తున్నారని అన్నారు. తోటి మహిళను కించపరిచినట్లు మాట్లాడిన ఆయన వ్యాఖ్యలను కనీసం అయన భార్య అయిన చైర్పర్సన్ ఖండించి నట్లయితే తాను సంతోషించే దానిని అన్నారు. జనసేన టిడిపి నాయకులు వెనిగట్ల వరప్రసాద్ మెట్ల సుబ్రహ్మణ్యం కోట నాగరాజు బత్తుల శివప్రసాద్ కోన కార్తీక్ నాగమల్లేశ్వరరావు తదితరులు కూడా పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ,బీసీ,యాదవ,ఆధ్యాత్మిక సంఘాల నేత గోసు వెంకట సుబ్బారావు కు ఘన సత్కారం

● సేవాతత్పరులు గోసు వెంకట సుబ్బారావు యాదవ్ రాజకీయ రంగంలోకి రావాలి: పి.ఎల్.పి. యాదవ్ పిలుపు



**మార్కాపురం,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** మార్కాపురం డివిజన్ లోని వివిధ ఉపాధ్యాయ సంఘాలలో ముఖ్యుడిగా పరిగణించబడి సామాజిక కార్యక్రమాలలో తన వంతు పాత్రను పోషించినటువంటి పెద్దారవీడు మండలం గుబ్బారు గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని దేవస్థానం ముఖ్య బాధ్యులు అయిన గోసు వెంకట సుబ్బారావు యాదవ్ యొక్క పదవీ విరమణ సందర్భంగా జరిగినటువంటి సన్మాన కార్యక్రమంలో వారిని గజమాలతో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్ మరియు వారి మిత్రబృందం ఘనంగా సత్కరించారు. కరోనా మహమ్మారి సమయంలో సామాజిక సేవలో పునీత మైనటువంటి సుబ్బారావు యాదవ్ ని పలువురు ఎంఈఓ లు, ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర, జిల్లా నాయకులు పలు రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు కొనియాడారు.తాను పని చేసినటువంటి వివిధ పాఠశాలల్లో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థిని, విద్యార్థులు ఉన్నతమైన విద్యను అభ్యసించే లాగా ప్రయత్నించి సుమారు 9 మందిని వైద్య వృత్తిలో స్థిరపడేలాగా మార్గదర్శకం చేసిన సుబ్బారావు యాదవ్ ని పలువురు లబ్ధి పొందిన విద్యార్థిని, విద్యార్థులు ఘనంగా సన్మానించి తమ అనుభవాలను తమ గురువు చూపిన దారిలో తాము ఉన్నతమైన స్థానాన్ని చేరిన విషయాన్ని తమ ప్రసంగంలో బహిరంగపరిచారు. తన సొంత మండలమైన తర్లుపాడు కేంద్రంలో యువతకు స్ఫూర్తిని నింపినటువంటి వివేకానందుడి యొక్క విగ్రహాన్ని ఏర్పాటు చేయడంలో సుబ్బారావు యాదవ్ చేసినటువంటి స్ఫూర్తిని పలువురు తర్లపాడు మండల నాయకులు కొనియాడారు. కనిగిరి, గిద్దలూరు , ఎర్రగొండపాలెం, మార్కాపురం, దర్శి నియోజకవర్గాల పరిధిలో ఉన్నటువంటి యాదవుల యొక్క అభిమానాన్ని చూడమని శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని దేవతల ఆలయ అభివృద్ధి కోసం పలువురుతో కలిసి సుబ్బారావు యాదవ్ చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆలయ కమిటీ అధ్యక్షులు మాజీ మండలాధ్యక్షులు అయిన పల్లెబోయిన వెంకట రాజు యాదవ్, జిల్లా యాదవ మహా సంఘం అధ్యక్షులు మేకనబోయిన గురు ప్రసాద్ యాదవ్, గుమ్మా గంగరాజు యాదవ్, చక్రపాణి యాదవ్, బాల నాగయ్య యాదవ్ తదితరులు గుర్తు చేసుకుంటూ సుబ్బారావు యాదవ్ ని దుస్సాలువాలతో పూలమాలలతోనూ ఘనంగా సత్కరించారు. బీసీ సంఘ నిర్మాణంలో 2011 నుంచి కీలక భూమిక పోషించినటువంటి సుబ్బారావు యాదవ్ పదవి విరమణ అనంతరం రాజకీయ రంగంలో ప్రవేశించి తరలుపాడు మండలం నుంచి ఎన్నికల్లో పోటీ చేసి ప్రజాసేవలో నిమగ్నం కావాలని లక్ష్మి ప్రసాద్ యాదవ్ ఆకాంక్షించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**వలిగొండ: ఆగష్టు 01, ( వార్త ప్రభ ప్రతినిధి ):** పట్టణానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన 23 వేల రూపాయలు పట్టణానికి చెందిన లబ్ధిదారుడు సముద్రాల వర్ష D/O సముద్రాల సురేష్ కి 23 వేల రూపాయల చెక్కుని గురువారం పట్టణ 251 బూత్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని సీఎం రేవంత్ రెడ్డి పేదల సంక్షేమానికి కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు మైసోళ్ళ లక్ష్మీ నరసింహ, యువజన కాంగ్రెస్ నాయకులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్, నాగెల్లి నాగేష్, మైసోళ్ళ వెంకటేష్, ఎండి ఆజాం, కాంబోజు పాండు, సముద్రాల మహేష్ బూత్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ మేయర్ జన్మదిన సందర్భంగా మొక్కలు నాటిన మొనార్ దుర్గాప్రసాద్



**జవహార్ నగర్, ఆగస్టు, 01: (వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్త జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొనార్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ ఎన్టీఆర్ కాలనీలో దివ్యాంగులతో కలిసి 50 మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులకు అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తూ, ముఖ్యంగా జవహర్ నగర్ లో ఉండే దివ్యాంగుల మహిళల వివాహాలకు పుస్తె మెట్టెలు ఎంతోమందికి అందించారని, వారన్నారు. అనంతరం దివ్యాంగులతో కలిసి డిప్యూటీ మేయర్ నివాసానికి చేరుకొని అభినందనలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ రెడ్డి శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ, దివ్యాంగులకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ప్రభుత్వం కూడా దివ్యాంగుల పట్ల సానుకూలంగా ఉందని అన్నారు. తన పుట్టినరోజుకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతి శ్రీధర్, జవహర్ నగర్ దివ్యాంగుల నాయకులు పెద్ద మెత్తటి రాము, సిద్ధి రాములు, రేణు బాబు, వెంకటేష్, అనోక్ . యాదగిరి చారి. సదానందం. తదితరులు పాల్గొన్నారు .

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన -కౌన్సిలర్ పంగహరి బాబు



**కీసర, నాగారం, ఆగస్టు, 01: (వార్తా ప్రభ)** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డులో గల మల్లికార్జున నగర్ నందు మున్సిపల్ సాధారణ నిధులు 5 లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులను వార్డు కౌన్సిలర్ పంగ హరిబాబు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లికార్జున నగర్ ప్రెసిడెంట్ కొండలరావు, అన్నమయ్య కాలనీ ప్రెసిడెంట్ పూర్ణ ప్రకాష్, రవి, మాధవి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం

## వలిగొండలో సంబరాలు

**వలిగొండ: ఆగష్టు 01, (వార్తప్రభ ప్రతినిధి)** పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్ వారు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణపై చారిత్రక తీర్పునివ్వడం శుభపరిణామమని, ఈ తీర్పును స్వాగతిస్తున్నామని వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఏబీసీడి ఎస్సీల్లో ఉన్న ఉప కులాలకు, ముఖ్యంగా మాదిగలకు సమానంగా రిజర్వేషన్ అందుతుందని పేర్కొన్నారు. 30ఏండ్ల నుండి వర్గీకరణ పోరాటం చేసిన మంద కృష్ణ మాదిగకు మిగతా మాదిగ ఉద్యమకారులందరికీ దాసరి అభినందనలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ నాయకులు స్వీట్లు పంచుతూ పటాకులు కాలుస్తూ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దుబ్బ దానయ్య చలిగంజి బిక్షపతి పోలేపాక జానకిరాములు, బిక్షపతి సందెల శ్రీనివాస్ మండల ఎంఆర్పిఎస్ నాయకులు పాల్గొన్నారు



# విద్యార్థులకు వినయ, విధేయతలతో కూడిన విద్యాభ్యాసాన్ని అందించండి

## - ఉపాధ్యాయులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ విజ్ఞప్తి



**శేరిలింగంపల్లి, ఆగస్టు 1 (వార్తాప్రభ):** బదిలీ లో భాగంగా వేరే స్కూళ్లకు వెళ్తున్న ఉపాధ్యాయులకు శేరిలింగంపల్లి డివిజన్ లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీడ్కోలు సన్మాన మరియు నూతనంగా విచ్చేసిన ఉపాధ్యాయులను స్వాగతిస్తూ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం బృందం ఆహ్వానానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్కూల్ హెచ్ఎం కార్పొరేటర్ ని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. బదిలీ అయిన ఉపాధ్యాయులను మరియు నూతనంగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను స్వాగతిస్తూ కార్పొరేటర్ సత్కరించారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ..పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిలో భాగంగా విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు విద్యాబోధన చేసి ఎంతోమంది విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దారని, ఇప్పుడు ఉద్యోగ బదిలీలలో భాగంగా ఇక్కడి నుంచి బదిలీ కావడం చాలా బాధాకరమన్నారు. వారు ఎక్కడ పని చేసిన విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేస్తూ ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని, పని చేసే పాఠశాలలో మంచి పేరు తెచ్చుకోవాలని కోరుతున్నామన్నారు. నూతనంగా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులకు కార్పొరేటర్ స్వాగతం పలికారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు వినయ విధేయత కూడిన విద్యాబుద్ధులు చెప్పి వారి ఎదుగుదలకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు బాగా చదువుకుని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు మహేందర్ రెడ్డి, శివకుమార్, పరమేష్, చంద్ర ప్రణేష్ రెడ్డి, బలరాం, రాజయ్య, అనంతయ్య, గోపాల్, వెంకటరామిరెడ్డి, యాదమ్మ, షమీం, శారద, స్వర్ణలత, భాగ్యలక్ష్మి రవి యాదవ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డ పుట్టగానే ముర్రు పాలు పట్టించాలి..

## ■ శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి కృష్ణవేణి



**వలిగొండ: ఆగష్టు 01, (వార్తప్రభ ప్రతినిధి)** బిడ్డ పుట్టగానే వీలైనంత త్వరగా గంటలోపు మురుపాలు పట్టించాలని శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి కృష్ణవేణి అన్నారు. గురువారం వలిగొండ మండల మొగిలిపాక గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. థీమ్ అంతరాలను తొలగించి తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ వాటి వల్ల బిడ్డకు కలిగే లాభాలను తల్లులకు వివరించారు తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని బిడ్డ పుట్టినప్పటి నుండి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఇలాంటి ఇతర పదార్థాలు ఇవ్వకూడదని ఆమె కోరారు తల్లి పాలల్లో అన్ని రకాల పోషకాలు ఉంటాయని ఆమె తెలిపారు. అదేవిధంగా 6 నెలల నుండి అనుబంధ ఆహారం ఇవ్వడంతో పాటు రెండు సంవత్సరాల వరకు తలిపాలు ఇవ్వాలని కృష్ణవేణి అన్నారు. ఇంకా చిన్నారుల పట్ల ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి చాగంటి శైలజ, సెక్టార్ సూపర్వైజర్ ధనమ్మ, హెల్త్ అసిస్టెంట్ అంగన్వాడీ టీచర్, ఆశా వర్కర్, హెల్పర్ తల్లులు పాల్గొన్నారు.

# మహిళా ఎమ్మెల్యేలను కించపరచడం రేవంత్ రెడ్డి నీచ రాజకీయాలకు నిదర్శనం

## -బి.ఆర్.ఎస్. నేత రవీందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, ఆగస్టు 1 (వార్తాప్రభ):** నిన్న అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలను ఉద్దేశిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు యావత్ మహిళా సమాజాన్ని కించపరిచాయని బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్ అన్నారు శేరిలింగంపల్లిహానియోజకవర్గం లోని మియాపూర్ చౌరస్తాలో నాయకుల తో కార్యకర్తల లతో కలసి నిరసన తెలియజేసిన రవీందర్ యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఒక నిండు చట్టసభలో అనేకసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన సబితా ఇంద్రా రెడ్డిని, సునీత లక్ష్మారెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ వెనకాల కూర్చున్న అక్కలను నమ్ముకుంటే జూబ్లీహిల్స్ బస్టాండ్ లో అడుక్కోవడమేహా తప్ప ఇంకోటి ఉండదని మాట్లాడడం ఏమాత్రంహా సమంజసం కాదని, ఈ మాటలు ఒక ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి మాట్లాడడం నీచమైన చర్యని అన్నారు. భారతీయ కుటుంబ వ్యవస్థలో మహిళలకు అగ్రస్థానం ఉన్నదని, "ఎత్రానర్యస్తు పూజ్యంతే - తత్రారమంతే దేవత" అని మహిళలను గౌరవించుకునే సమాజంలో, చట్టసభల్లో అనుభవం కలిగిన మహిళా ఎమ్మెల్యేలను కించపరిచినట్లు మాట్లాడడంహా రేవంత్ రెడ్డి నీచమైన రాజకీయాలకు నిలువుటద్దమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిహా అసెంబ్లీ సాక్షిగా మహిళా ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రేవంత్ రెడ్డికి గుణపాఠం తప్పదని రవీందర్ యాదవ్ హెచ్చరించారు.



# అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తాం -కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు.



**కూకట్ పల్లి, ఆగస్టు 1 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస కాలనీ లేక్ వ్యూ విల్లాస్ లో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై జిహెచ్ఎంసి అధికారులతో, కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పాదయాత్ర చేసి క్షేత్ర స్థాయిలో స్వయంగా పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ హైదర్ నగర్ డివిజన్ సంతులిత, సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని, దశల వారిగా అభివృద్ధి పనులు చేపడుతామని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని కాలనీ వాసులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలను పరిగణలోకి తీసుకోని కాలనీలలో స్వయంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజల నుండి సమస్యలను తెలుసుకుని సత్వర పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని, ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులను కూడా పరిగణలోకి తీసుకుని త్వరితగతిన సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలిపారు. అదేవిధంగా కాలనీల అభివృద్ధికి కృషి చేస్తానని కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని, కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు డ్రైనేజీ, రోడ్లు, మంచినీరు, వీధి దీపాలు, ఎలక్ట్రికల్ సంభందిత సమస్యలను శాశ్వత పరిష్కారం చూపుతామని త్వరలోనే పనులు ప్రారంభించి కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి కానీ కార్పొరేటర్ కార్యాలయం దృష్టికి కానీ తీసుకువస్తే పరిష్కరిస్తానని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు డీఈ రమేష్, ఏఈ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, కాలనీ వాసులు మాధవరావు, నాగి రెడ్డి, శ్రీనివాస్, కోలన్ సంజీవ రెడ్డి, కోలన్ చంద్ర మోహన్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, బన్నయ్య, సంపత్, వెంకట్, యాది రెడ్డి మరియు నాయకులు నిరంజన్ గౌడ్, మాధవరావు, నిఖిల్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

## హైదరాబాద్

# ట్రాఫిక్ నిబంధనలు అధిగమిస్తే కఠిన చర్యలు..

## ■ వలిగొండ ఎస్సై డి మహేందర్..



**వలిగొండ: ఆగష్టు 01, (వార్తప్రభ ప్రతినిధి)** ట్రాఫిక్ నిబంధనలకు పాటించి ప్రయాణికులకు సహకరించాలని వలిగొండ ఎస్సై డి మహేందర్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని రోడ్డు నిబంధనలు పాటించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..తోపుడు బండ్లు రోడ్డుమీదికి తీసుకురావద్దు రోడ్డు వ్యాపారులు పండ్లు పూల బండిలు రోడ్డు ఇరువైపులా రోడ్డు వెడల్పు ఉండేటట్టు ట్రాఫిక్ లేకుండా చూసుకోవాలన్నారు. అలాగే టూ వీలర్ మోటార్ సైకిల్ రోడ్డుపై ట్రాఫిక్ ఇబ్బంది కలవకుండా పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. అలాగే ఆర్టీసీ బస్సు డ్రైవర్లు రోడ్డుపై నిల్పవద్దని రోడ్డుకు పక్కన నిల్పాలని తెలియజేశారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమించినట్లయితే వారిపై చట్టపరమైన తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఐ వెంట పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శంకర్, పాండు, లివేందర్ భరత్, పాల్గొన్నారు.

# న్యూ అంబేద్కర్ నగర్ కాలనీ సమస్యలపై మేయర్ ను కలిసిన కాలనీవాసులు.

**జవహర్ నగర్, ఆగస్టు, 01: (వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని 5వ డివిజన్ న్యూ అంబేద్కర్ కాలనీవాసులు మేయర్ దొంతగాని



శాంతి కోటేష్ గౌడ్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఐదవ డివిజన్ కార్పొరేటర్ మురుగేష్ కనబడడం లేదని, కాలనీలలో సీసీ రోడ్లు, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదని, వర్షాలు పడడంతో రోడ్లన్నీ బురద మయం అయ్యాయని, త్వరలో బోనాల పండుగ ఉన్నందున గుంతల మయమైన రోడ్లను బాగు చేయాలని మేయర్ దృష్టికి తీసుకెళ్లాగా వెంటనే స్పందించిన మేయర్ డివిజన్ లో పర్యటించి కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ సిబ్బందిని పిలిపించి కొన్ని సమస్యలకు సత్వర పరిష్కారం చూపించారు. మిగతా సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని, బోనాలకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేస్తామని ప్రజలకు హామీని ఇవ్వడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అయిదవ డివిజన్ ఇంచార్జ్ అబ్బగొని రాజ్ కుమార్ గౌడ్, ఆరవ డివిజన్ కార్పొరేటర్ పల్లపు రవి, న్యూ అంబేద్కర్ నగర్ కాలనీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, కాలనీవాసులు శ్రీనివాస్, చంద్రమౌళి, మల్లేష్, నరేందర్, సత్యనారాయణ, కిరణ్, మధుకర్, చిరంజీవి, దామోదర్, ఆంజనేయులు, వెంకటేష్, గణేష్, జాన్, అసిఫ్, ఏసుబాబు, బంగారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం...

**నిజాంపేట్ ఆగస్టు 01 (వార్తాప్రభ) :** సీఎం రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేలపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బిఅర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఅర్ పిలుపుతో మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానంద ఆదేశానుసారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ త్రి మంకీస్ సెంటర్ అమరవీరుల స్తూపం వద్ద ఎన్ఎంసి డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బి అర్ ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేసారు. వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, మహిళా నాయకులు, ఎన్ఎంసి బిఅర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణపై సుప్రీం చారిత్రాక తీర్పు -చిరుమర్తి రాజు



**కూకట్ పల్లి, ఆగస్ట్ 1 (వార్తాప్రభ)** మాదిగ యూత్ జాక్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు చిరుమర్తి రాజు ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన చారిత్రక తీర్పును స్వాగతిస్తున్నామని అన్నారు. సుప్రీం కోర్టు గొప్ప తీర్పు ఇచ్చిన న్యాయమూర్తులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. 50ఏళ్ల సుదీర్ఘ సమస్యకు నేడు పరిష్కారం లభించిందని, ఎన్నో ఏళ్ల పోరాటానికి నేడు ఫలితం లభించిందని ఎన్నో త్యాగాలకు గౌరవం దక్కిందని, దశాబ్దాల కల నెరవేరిందన్నారు. దళితులందరకీ ఇది పండుగ రోజుని ఇంటింటా సంబురాలు జరుపుకునేందుకు మంచి ఫలితమని హర్షం వ్యక్తం చేశారు.

# ఎడిటోరియల్

## జగన్ 'దర్బార్' మొదలయినట్టేనా?

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ అనూహ్యంగా పరాజయం పాలైంది. వై నాట్ 175 అంటూ చివరకు 11 స్థానాలకే చాప చుట్టేసింది. వైసీపీ అధినేత జగన్, మంత్రి పదవులు నిర్వహించినవారిలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మినహా మిగిలినవారంతా ఓటమి పాలయ్యారు. జగన్ అధికారంలో ఉన్న ఐదేళ్లు పూర్తిగా తాడేపల్లి క్యాంప్ ఆఫీసు, నివాసానికే పరిమితమయ్యారని.. ప్రజలకు ఆయన దూరమయ్యారని.. అందుకే ఓటమి పాలు కావల్సి వచ్చిందని విశ్లేషణలు సాగాయి. 2019 ఎన్నికల ముందు ప్రత్యేక హోదా, రైతుల కోసం ధర్నాలు, పాదయాత్ర ఇలా అనేక రూపాల్లో జగన్ ప్రజల్లోనే ఉన్నారు. అయితే 2019లో అధికారంలోకి వచ్చాక పూర్తిగా జగన్ ప్రజలకు దూరమయ్యారని.. సలహాదారులు, ప్రాంతీయ సమన్వయకర్తలపైనే ఆధారపడ్డారని విమర్శలు వ్యక్తమయ్యాయి. పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలకు దూరం కావడం వైసీపీ ఓటమికి ప్రధాన కారణాల్లో ఒకటనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలకు దగ్గరవడానికి శ్రీకారం చుట్టారు. ఎన్నికలు అయ్యాక రెండు పర్యాయాలు బెంగళూరులోని ఇంటిలో కొద్దిరోజులు గడిపిన జగన్ తాజాగా తాడేపల్లికి తిరిగొచ్చారు. ప్రజలు ఆయనను కలిశారు. పలు సమస్యలపై ఆయనకు వినతిపత్రాలు అందించారు. అదేవిధంగా వివిధ జిల్లాల నుంచి వైసీపీ నేతలు, కార్యకర్తలు కూడా తరలివచ్చారు. జగన్ ను కలిశారు. జగన్ కూడా గతంలో జరిగిన తప్పును గుర్తించి నేతలు, కార్యకర్తలకు బాగానే సమయం ఇచ్చారని అంటున్నారు. ప్రతి ఒక్కరితోనూ మాట్లాడి.. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారని చెబుతున్నారు. తనను కలవడానికి వచ్చిన ప్రతి ఒక్క నేత, కార్యకర్తతో ఆయన ఫొటోలు తీసుకున్నారు. దీంతో ఇన్నాళ్లూ ఏదైనా సమస్య ఉంటే పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లతోనూ, సజ్జల రామకృష్ణారెడ్డి వంటి సలహాదారులకు చెప్పుకోవడానికి మాత్రమే పరిమితమైన పార్టీ నేతలు ఇప్పుడు జగన్ తమకు సమయం ఇస్తుండటం, ఆప్యాయంగా మాట్లాడుతుండటంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన కుమారుడు నారా లోకేశ్, ఇతర నేతలు ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్నారు. ప్రజాదర్బార్లు నిర్వహిస్తున్నారు. టీడీపీ ఆఫీసులోనూ ఎవరో ఒక ముఖ్య నేత ఉండి కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారు. జనసేన పార్టీ సైతం ఇదే విధానాన్ని అవలంబిస్తుంది. అధికారంలోకి రాకముందు జనసేనాని పవన్ కళ్యాణ్ రాష్ట్రమంతా జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించిన సంగతి తెలిసిందే, ప్రజల నుంచి వివిధ సమస్యలపైన వారి వినతిపత్రాలు స్వీకరించారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కూడా ఆయన ఇదే పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ సైతం ప్రజా దర్బార్ మొదలుపెట్టినట్టేనని చెబుతున్నారు. ప్రతిపక్షంలో ఉండనున్న ఈ ఐదేళ్లూ వీలైనంత మేర ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని ఆయన నిర్ణయించుకున్నారని అంటున్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీల పరిశీలన

■ రోడ్ అండర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి ■ విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులకు ఆదేశాలు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలను విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఐఏఎస్ గురువారం ఉదయం 30వ డివిజన్, రామకృష్ణాపురం మధ్య కట్ట నందు తానే స్వయంగా లబ్ధిదారుల బయోమెట్రిక్ తీసుకొని, వారితో మాట్లాడి, ప్రతి నెల పెన్షన్ వస్తుందా లేదా? ఇంటి వద్దనే పెన్షన్ ఇస్తున్నారా లేదా? ఎంత పెన్షన్ ఇస్తున్నారని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఆ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో పర్యటించి సెక్రటరీలు పంపిణీ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. తదుపరి 29వ డివిజన్ మధురానగర్ లో గల రోడ్ అండర్ బ్రిడ్జ్, బి ఆర్ టి ఎస్ రోడ్డు దగ్గర గల జీఎస్ శాస్త్రి పార్క్ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చివరి దశలో ఉన్న రోడ్ అండ్ బ్రిడ్జి, సర్వీస్ రోడ్ నిర్మాణ పనులను పూర్తి చేసి త్వరలో ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. బుడమేరు కాలువలోని గుర్రపు డెక్కులను తీసి కాలువను పరిశుభ్రపరచాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఫుడ్ జంక్షన్ దగ్గరలో గల జీఎస్ శాస్త్రి పార్క్ ను సందర్శించిన కమిషనర్, పార్క్ లో ఆహ్లాదకరమైన వాతావరణం ఎల్లప్పుడూ ఉంచాలని, పారిశుద్ధ నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా ఉండాలని, పార్క్ ఆవరణలో వాకింగ్ ట్రాక్ ను అభివృద్ధి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

## కనుపర్తి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు!



**పొదలకూరు ఆగష్టు 01 (వార్తాప్రభ)** మండలంలోని కనపర్తి గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకటాచలం సిడీపీఓ విజయలక్ష్మి మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత ముర్రుపాల ఆవశ్యకత గురించి వివరించారు. పసితనంలో పిల్లలకు తల్లిపాలు తాగించడం ద్వారా పిల్లలకు రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తద్వారా పిల్లలు ఆరోగ్యవంతులుగా వుంటారన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతిలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు నాగ మల్లీశ్వరి, సుజాత, తిరుపతమ్మ, ఆశా వర్కర్ యశోదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలతెల్లారకముందే గుమ్మం ముందే పింఛన్ల పంపిణీ

### కోడి కూతతో పోటీ పడి పింఛన్లు పంపిణీ చేసిన వెల్ఫేర్ సెక్రటరీ లు





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో ఎన్డీయే కూటమి తెదేపా ప్రభుత్వం ఆదేశాలు మేరకు పింఛన్లు లబ్ధిదారులకు గుమ్మం ముందే పింఛన్లు అందించడంలో వార్డుల వెల్ఫేర్ కార్యదర్శులు కోడి కూతతో పోటీ పడ్డారు. తెలతెల్లారకముందే ఇంటింటికి తిరిగి ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చడానికి పరుగులు తీశారు. ముఖ్యంగా పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ప్రతి డివిజనులో పింఛన్లు పంపిణీ సంక్రాంతి పండుగ భోగిమంటలకోసం తెల్లవారుజామునే మేల్కొన్న చందంగా ప్రతి వీధుల్లో సందడి నెలకొంది. 132 వ సచివాలయం వేల్ఫర్ కార్యదర్శి పమ్మిడిమర్రి కుమార్ రాజా, హెల్త్ సెక్రటరీ దుర్గమ్మ, అలాగే 149 వ సచివాలయం వేల్ఫర్ కార్యదర్శి తూమాటి జాన్సన్ ,అలాగే ప్రతి డివిజనుల్లో సచివాలయం సిబ్బంది ఒకరినొకరు పోటీ పడి పింఛన్లు పంపిణీ చేశారు. వైసీపీ ప్రభుత్వ విడతల వారీగా పెంచి ఇచ్చిన పింఛన్లు కంటే అదనంగా మరో వెయ్యి పెంచి ఇవ్వడం, అదీనూ తెల్లవారుజామునే రూ 4 వేలు డబ్బులు తీసుకొన్న లబ్ధిదారుల ఆనందానికి అవధులు లేవనే చెప్పాలి.

## ఆత్మీయ పలకరింపుతో ఎన్టీఆర్ భరోసా

■ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ డాక్టర్ జి.సృజన ■ శాసనసభ్యులు గద్దె రామమోహన్ ■ ఓ మంచి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్న కలెక్టర్ ■ పేదలపట్ల నిజమైన ప్రేమతో ప్రభుత్వం పనిచేస్తోందన్న శాసనసభ్యులు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరిస్తూ వారి ఇళ్లవద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల మొత్తాన్ని అందించే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామమోహన్.. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొన్నారు. విజయవాడ యనమలకుదురు రోడ్డు, కృష్ణానగర్‌లో గురువారం జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగస్వాములై లబ్ధిదారులను స్వయంగా కలిసి పెన్షన్ మొత్తాన్ని అందించారు. గౌరవ ముఖ్యమంత్రి తరఫున క్షేమసమాచారాన్ని తెలుసుకొని ఎస్.ఆశీర్వాదం, రజియాబేగం, పి.మేరీలకు వృద్ధాప్య పెన్షన్ మొత్తం రూ. 4 వేలు చొప్పున అందించారు. అదేవిధంగా డయాలసిస్ చేయించుకుంటున్న నాగవరపు బాలాజీకి రూ. 10 వేల పెన్షన్ మొత్తాన్ని అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు గౌరవ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి.సృజన మాట్లాడుతూ జిల్లాలో 2,34,143 మంది పెన్షన్‌దారులకు దాదాపు రూ. 99 కోట్ల మేర అందించడానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రణాళికాయుతంగా ఏర్పాట్లు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు తమకు మ్యాప్ చేసిన లబ్ధిదారుల ఇళ్లవద్దకే వెళ్లి పెన్షన్ మొత్తం అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున భాగస్వాములయ్యారని ఇంతమంచి కార్యక్రమంలో తానూ పాల్గొనడం ఆనందంగా ఉందని కలెక్టర్ సృజన పేర్కొన్నారు.

**పేదల క్షేమం, సంక్షేమంపై చిత్తశుద్ధి: ఎమ్మెల్యే గద్దె రామమోహన్** పేదలు ఇబ్బందిపడకూడదనే ఉద్దేశంతో ప్రణాళికాయుతంగా ఏర్పాట్లు చేసి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల మొత్తాన్ని అందించినట్లు విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామమోహన్ అన్నారు. పేదల క్షేమాన్ని, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారిపై నిజమైన ప్రేమతో, చిత్తశుద్ధితో ప్రభుత్వం సేవలందిస్తోందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతోనే ఇళ్ల వద్దనే పెన్షన్ల మొత్తాన్ని అందించడం జరుగుతోందని.. గతంలో సాధ్యం కాదన్న దాన్ని సుసాధ్యం చేసి చూపామన్నారు. కొత్తగా అర్హులు ఎవరైనా ఉంటే వారిని కూడా గుర్తించి పెన్షన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అదే విధంగా గతంలో వివిధ కారణాల వల్ల పెన్షన్లు నిలిచిపోయిన వారి జాబితాను మళ్లీ సమీక్షించి.. అర్హత ఉన్నవారికి కూడా లబ్ధి చేకూర్చనున్నట్లు తెలిపారు. పెన్షన్ మొత్తాన్ని పెంచి పేదలకు అందిస్తున్న గౌరవ ముఖ్యమంత్రికి లబ్ధిదారుల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, స్థానిక కార్పొరేటర్ ఎం.ప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మచిలీపట్నం, చిన్నాపురంలో పెన్షన్ పంపిణీ చేసిన మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం ఆగష్టు 01, (వార్తప్రభ ప్రతినిధి)**రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర గురువారం మచిలీపట్నంలో 49వ డివిజన్ నారాయణపురం యానాదుల కాలనీలో , బందరు మండలం చిన్నాపురం గ్రామంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్థానిక నారాయణపురంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక కష్టాలున్నా పేదలకు ఒకటో తేదీనే పెన్షన్ అందిస్తున్నట్లు తెలిపారు. పేదల పెన్నిది, ఆత్మ బంధువు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రమేనని మంత్రి అన్నారు. చిన్నాపురంలో 100% అంగవైకల్యంతో బాధపడుతున్న బోదాల సునీతకు రూ. 15వేలు,రోడ్డు ప్రమాదంలో గాయపడి పూర్తి వైకల్యంతో మంచానికే పరిమితమైన లబ్ధిదారుడు కొండేటి నాంచారయ్యను అక్కున చేర్చుకుని రూ. 15 వేల పెన్షన్ అందించారు. కష్టబడి చదువుకున్నప్పటికీ రోడ్డు ప్రమాదం మంచాన పడేసిందని ఆవేదన వ్యక్తం చేయగా ఓదార్చి ధైర్యం చెప్పారు. చేనేత కార్మికుల ఇళ్లకు వెళ్లి వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. చేనేత కార్మికులకు 50 సంవత్సరాలకే పెన్షన్ ప్రారంభించిందే తమ ప్రభుత్వం అని వివరించి.. గౌర్రె సుబ్బారావు అనే లబ్ధిదారునికి రూ. 4వేల చేనేత పెన్షన్ అందించారు. సొసైటీలు మూతబడడంతో ఇబ్బందులు ఎదుర్కుంటున్నామని తెలుపగా, సమస్యల పరిష్కరించేలా అధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వంతోనే పెన్షన్లు ప్రారంభమయ్యాయని మంత్రి తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ రూ. 30తో పెన్షన్ ప్రారంభించగా, చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక రూ. 75 చేశారని, ఆ తర్వాత వచ్చిన కాంగ్రెస్ పదేళ్లలో రూ. 200 మాత్రమే చేస్తే.. చంద్రబాబు ఐదేళ్లలో ఏకంగా రూ. 2000కు పెంచిన విషయం గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఒకేసారి రూ. 4000 కు పెన్షన్ పెంపు చేశారని, గత నెలలో 3 నెలల బకాయి సొమ్ముతో కలిపి రూ. 7000 ఇచ్చామన్నారు. ముఖ్యమంత్రి పేదల కష్టాలు, వారి ఇబ్బందులు తెలిసిన వారు కాబట్టే వారికి మేలు చేయడం గురించి ఆలోచిస్తున్నారని తెలిపారు. సచివాలయ సిబ్బందితో తొలి రోజునే 90శాతం పైగా పెన్షన్ల పంపిణీ పూర్తి చేశామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ల నారాయణరావు, మాజీ ఉప సభాపతి బురగడ్డ వేదవ్యాస్, బండి రామకృష్ణ, గొర్రెపాటి గోపీచంద్, ఇలియాస్ పాషా, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి లంకె నారాయణ ప్రసాద్, కుంచె నాని, రోండి కృష్ణ, నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, చిన్నాపురం సర్పంచ్ కాగిత గోపాలరావు, గనిపిశెట్టి గోపాల్ , తదితరులు పాల్గొన్నారు.



## పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యుడిగా ఎంపీ బాలశౌరి ఎన్నిక!!!

**మచిలీపట్నం ఆగష్టు 01, (వార్తప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యుడిగా మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి ఎంపికయ్యారు. ఈ మేరకు గురువారం ఎంపీ కార్యాలయం నుంచి నోట్‌ను విడుదల చేశారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులుగా మొత్తం 19 మంది పేర్లను పరిశీలించగా.. అందులో 15 మందిని కమిటీ సభ్యులను ఎన్నుకోగా మచిలీపట్నం ఎంపీ బాలశౌరి పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యుడిగా ఎంపికయ్యారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ కేంద్ర ప్రభుత్వ ఖాతాలను పరిశీలించనుంది.

## వరి పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి!



**పొదలకూరు ఆగష్టు 01 (వార్తాప్రభ)** తాటిపర్తి గ్రామంలో వరి పొలాలను స్థానిక రైతులతో కలిసి గురువారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి సత్యవాణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు పలు సూచనలు జారీ చేశారు. వరి తెగులు నివారణకు పాటించాల్సిన జాగ్రత్తలు తెలిపారు. అనంతరం స్థానిక సచివాలయంలో రైతులతో సమావేశం నిర్వహించారు. పంట సాగుదారుల హక్కు మంజూరు పత్రాల ఆవశ్యకత, రైతుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న పథకాలు, సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు ఎలా పొందాలి, రైతులకు అందుబాటులో వున్న పలు రకాల రుణాల గురించి వివరించారు. పలువురు రైతుల సందేహాలను నివృత్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సంచాలకులు నర్సోజీరావు, పొదలకూరు ఏడీఏ శివనాయక్, మండల వ్యవసాయ అధికారి వాసు, ఏడుకొండలు నాయక్, మౌనిక, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి రూ 1 లక్ష విరాళం అందజేత




**విజయవాడ పశ్చిమ ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గుంటూరు సంగడిగుంట ఆంజనేయ స్వామీ దేవాలయం నిర్మాణ నిమిత్తం ఒక లక్ష రూపాయలు జల్లెడ శ్రీనివాసరావు గురువారం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో సుష్మా గౌడ్ ఫౌండేషన్ అధ్యక్షులు జల్లెడ శ్రీనివాసరావు. ఉపాధ్యక్షులు నాగ వెంకట శివ ప్రసాద్ ప్రధాన కార్యదర్శి జల్లెడ ఓంకారం కార్య దర్శి. జల్లెడ సుష్మరావు గౌడ్ కోశాధికారి. జల్లెడ జయ సుస్మితా రావు గౌడ్. సహ కార్యదర్శి. హరితా గౌడ్ ముఖ్య అతిథి డాక్టర్ శౌంఠి కిషోర్ , దేవాలయ ట్రస్టు బోర్డు మెంబర్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్!!!

**మచిలీపట్నం ఆగష్టు 01, ( వార్త ప్రభ ప్రతినిధి ):**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గురువారం ఉదయం గిలకలదిండిలో రూపుదిద్దుకుంటున్న ఫిషింగ్ హార్బర్ ను సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఫిషింగ్



హార్బర్ నిర్మాణానికి సంబంధించిన పురోగతి పనుల వివరాలను ఆయన సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రూ. 422 కోట్ల వ్యయంతో రూపుదిద్దుకుంటున్న ఫిషింగ్ హార్బర్ నిర్మాణంలో డ్రెడ్జింగ్, నార్త్, సౌత్ బ్రేక్ వాటర్ పనులు చురుకుగా సాగుతున్నాయని, మొత్తం మీద 50 శాతం మేర పనులు పూర్తయినట్లు ఆంధ్రప్రదేశ్ మారిటైం ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ అధికారులు కలెక్టర్కు వివరించారు. మత్స్యశాఖ జిల్లా అధికారి ఏ చంద్రశేఖర్, ఏపీ ఎమ్ఐడిసిఎల్ ఈఈ మునిరెడ్డి, ఏఈ మహేష్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## అనాధ బాలలకు మైత్రీ ఫౌండేషన్ లంచ్ బాక్సులు వితరణ!!!



**మచిలీపట్నం ఆగష్టు 01, (వార్తప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం గురువారం బందరు మండలం మంగినపూడిలోని మైఖేల్ అంసాల్డో సోషల్ సర్వీస్ సొసైటీ గుణదల వారి ఆధ్వర్యంలో జరిగిన ఓర్ఫాన్స్ డే వేడుకలలో భాగంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాలబాలికల కు మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు ? 10,000 విలువైన లంచ్ బాక్సులు వితరణ చేయడం జరిగింది. ఈ సంద్భంగా వారు మైత్రీ ఫౌండేషన్ ద్వారా మచిలీపట్నం పరిసర ప్రాంతాలలో చేస్తున్న సేవా కార్యక్రమాలు గురించి అడిగి తెలుసుకుని హర్షం వ్యక్తంచేశారు. అంతేకాకుండా తమ పిల్లలకు చేసిన సాయాన్నికి కృత్ఞతలు తెలిపారు. అనంతరం మైత్రీ ప్రతినిధులు కొద్దిసేపు ఆ బాలలతో ముచ్చటించారు. ఈ కార్ర్యమంలో మైత్రీ ఫౌండేషన్ అధ్యక్షులు కె. వేణు కుమార్, సభ్యులు కనక రాజు, హర్షిత్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ సరిగా లేని వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న ఎస్ఐ టి.రామకృష్ణ



**కైకలూరు ఆగస్టు 1 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం, కైకలూరు రూరల్ ఎస్సై టి రామకృష్ణ వదర్లపాడు బ్రాంచ్ సెంటర్ నందు నెంబర్ ప్లేట్ సరిగ్గా లేకుండా,ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వాహనదారులకు ఏలూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కైకలూరు రూరల్ ఎస్సై కౌన్సిలింగ్ నిర్వహించారు.

# పండుగ వాతావరణం లో పింఛన్ల పంపిణీ

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గంలో గురువారం పండుగ వాతావరణం లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం 90% శాతం పైగా పూర్తి చేశామని ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు. సచివాలయల సిబ్బంది, ఇతర ప్రభుత్వ అధికారులు, ఎన్డీయే కూటమి నాయకుల, సమన్వయంతో, పశ్చిమ లో ఉదయం ఆరు గంటలకె పింఛన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ సక్రమంగా సజావుగా జరిగిందని వృద్ధులకు రూ 4000 వేలు దివ్యాంగులకు రూ 6 వేలు అందజేశామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబెట్టుకున్నారని తెలిపారు. అనివార్య కారణాలవలన ఎవరికైనా పింఛన్ అందకపోతే వారికి సచివాలయ కార్యదర్శులు మరుసటి రోజు పంపిణీ చేస్తారని పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయం నుండి విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రత్యేక కౌంటర్లలో సరసమైన ధరల్లో నాణ్యమైన సరుకులు

■ రైతు బజార్లు, పెద్ద సంస్థాగత రిటైల్ దుకాణాల్లోనూ అందుబాటు ■ జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రివర్యుల ఆదేశాలను అనుసరించి జిల్లాలో రైతుబజార్లు, పెద్ద సంస్థాగత రిటైల్ దుకాణాల్లో సరసమైన ధరల్లో నాణ్యమైన నిత్యావసర సరుకులు అందుబాటులో ఉన్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉషోదయ, మెట్రో, రిలయన్స్, డీమార్ట్ తదితర పెద్ద రిటైల్ దుకాణాల్లో ప్రత్యేక కౌంటర్ల ద్వారా సరసమైన ధరలకు నాణ్యమైన సరుకులు పొందొచ్చాన్నరు. ప్రస్తుతం మార్కెట్లో కిలో కందిపప్పు (దేశవాళి) ధర రూ. 181 ఉండగా, ప్రత్యేక కౌంటర్లలో రూ. 150కే అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అదే విధంగా కిలో బియ్యం (స్టీమ్డ్–బీపీటీ/సోనామసూరి) ధర మార్కెట్లో రూ. 55.85 ఉండగా ప్రత్యేక కౌంటర్లలో రూ. 48కే అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. కిలో బియ్యం (పచ్చి–బీపీటీ/సోనా మసూరి) రూ. 52.40 ఉండగా.. ప్రత్యేక కౌంటర్లలో రూ. 47కే లభిస్తుందని వివరించారు. అన్ని అమ్మకం కౌంటర్ల వద్ద సరుకుల నాణ్యతను టెక్నికల్ సిబ్బంది, తూకాన్ని లీగల్ మెట్రాలజీ సిబ్బంది తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ కౌంటర్లను సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ నిధి మీనా సూచించారు.

# ఏపిలోని సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సి.జి.డి) ప్రాజెక్టుల పై ప్రశ్నించిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

**విజయవాడ ఆగస్టు 1 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్లలో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సి.జి.డి) ప్రాజెక్టులు ఎన్ని ఏర్పాటు చేయటం జరిగింది? ఆ ప్రాజెక్టుల కోసం ఏ సంవత్సరం ఎన్ని నిధులు విడుదల చేయటం జరిగిందనే అంశంపై పలు ప్రశ్నలను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ గురువారం పార్లమెంట్ ప్రశ్నోత్తరాల సమయంలో కేంద్ర పెట్రోలియం, సహజ గ్యాస్ సహాయ మంత్రి సురేష్ గోపి ను ప్రశ్నించారు. అలాగే గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఏర్పాటు చేసిన సి.జి.డి ప్రాజెక్టుల పురోగతి, ఆ ప్రాజెక్టులను చేపట్టిన కంపెనీల వివరాలు, ప్రాజెక్టులు పూర్తి చేయటానికి విధించిన కాల పరిమితి తెలియజేయాలని కోరారు. ఇక సి.జి.డి పైప్ లైన్ ఏర్పాటు కొత్త ప్రాజెక్ట్ ప్రతిపాదనలు అందుకోవటం జరిగిందా? అందుకుంటే ఆ వివరాలు తెలియజేయాలని కోరారు. వీటిపై కేంద్ర పెట్రోలియం, సహజ గ్యాస్ సహాయ మంత్రి సురేష్ గోపి బదులిస్తూ సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సి జి డి) నెట్‌వర్క్ అభివృద్ధి లో భాగంగా పైప్డ్ నేచరల్ గ్యాస్ (పి ఎన్ జి) కనెక్షన్లు అందించడం, కంప్రెస్ నేచరల్ గ్యాస్ (సి ఎన్ జి) స్టేషన్ల వుంటాయన్నారు. ఈ కార్యకలాపాలను పెట్రోలియం, సహజ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డ్ (పి ఎన్ జి ఆర్ బి) ద్వారా ఆమోదించబడిన సంస్థలు నిర్వహిస్తాయని తెలియజేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం మొత్తం సి జి డి నెట్‌వర్క్ కిందకి వచ్చిందని వివరించారు. సి.జి.డి ప్రాజెక్టుల కోసం ఖర్చు సంబంధిత సి.జి.డి సంస్థలపై ఉంటుందని చెప్పారు. ఈ ఆమోదిత సంస్థలకు 8 నుంచి 10 సంవత్సరాల్లోపు 987 సి.ఎన్.జి స్టేషన్లు, 98,91,912 పి.ఎన్.జి కనెక్షన్లు స్థాపించడానికి కనీస పని ప్రణాళిక (ఎమ్ డబ్ల్యూ పి ) కలిగి వుంటుందని తెలిపారు. అలాగే గత ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో శ్రీకాకుళం, విశాఖపట్టణం, విజయనగరం జిల్లాలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన లిమిటెడ్, అనంతపురం, కడప జిల్లాల్లో ఎ.జి.పి సిటీ గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎ.జి.పి సిటీ గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్, కర్నూలు, గుంటూరు, ప్రకాశం జిల్లాలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, చిత్తూరు జిల్లాలో ఎ.జి.పి సిటీ గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలకు సి.జిడి ఆమోదం పొందినట్లు తెలిపారు.

# ఆధునిక సాంకేతిక చర్యలతో దోమల నియంత్రణ

**– కాలువలను ట్రక్సర్ ద్వారా పరిశుభ్రపరచుట, డ్రోన్ ద్వారా యం.ఎల్ ఆయిల్ స్ప్రే – విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులకు ఆదేశాలు**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు దోమల వల్ల కలుగు వ్యాధులను నివారించడానికి దోమల లార్వను కాలువల్లో నియంత్రించేందుకు ఆధునిక పద్ధతులను అనుసరించాలని, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం ఉదయం రామకృష్ణాపురంలోని, బుడమేరు కాలువ పరిశీలిస్తూ, నిరంతరం వ్యర్థాలు పేరుపోకుండా ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించేందుకు ట్రక్సర్ మెషిన్ ద్వారా శుభ్రపరచాలని, వ్యర్థాలు పేరుకుపోయినచోట దోమల లార్వా ఉండే అవకాశాలు ఉంటాయి కాబట్టి మనుషులు వెళ్లలేని ప్రదేశాలలో డ్రోన్ల సహాయంతో యం ఎల్ ఆయిల్ స్ప్రే నిరంతరం స్ప్రే చేస్తూ దోమలని అరికట్టాలని. తద్వారా దోమల వల్ల కలుగు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా లాంటి వ్యాధులను అరికట్టవచ్చని అన్నారు. కెనాల్ బండ్ పైన ఉన్న వ్యర్థాలను కూడా ఎప్పటికప్పుడు శుభ్రపరచి, గ్రీనరీని అభివృద్ధి చేయాలని, కెనాల్ చుట్టుపక్కల గ్రీనరీ పెంచడం ద్వారా కాలుష్యాన్ని నివారించడమే కాకుండా వాతావరణం లో కార్బన్ డయాక్సైడ్ ని కూడా తగ్గించే అవకాశం ఉంటుందని, తద్వారా ఆక్సిజన్ శాతం పెరగటం వల్ల ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. విజయవాడ నగరంలో ఉన్న బందర్, ఏలూరు, రైవస్ కాలవల్లో ట్రక్సర్ వాహనం వినియోగిస్తూ పేరుకుపోయిన వ్యర్థాలను నిరంతరం తొలగిస్తూ, దోమల వ్యాప్తిని అరికట్టాలని అన్నారు.

# భువి నుండి దివి కేగిన సేవా కరుణామూర్తి... కన్నీటి వీడ్కోలు పలికిన వేలాది మంది ప్రజలు!!!

■ కడసారిగా చూసి కన్నీరు మున్నీరు గా విలపించిన దైవదేవకులు!!! ■ ఆంధుడైన ఆగక దైవ సేవలో చరిత్ర సృష్టించిన సేవా సాగరం!!!





**మచిలీపట్నం ఆగష్టు 01, (వార్తప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం గురువారం మహా సేవకుడు మన మధ్య లేకపోయినా మహానుభావుడు తన కుమారుడు రూపంలో జ్ఞాపకాలను మన మధ్య వుంచాడని ప్రజల నమ్మకం. కన్నీరు, కష్టం , వేదన, ఆవేదనతో తన వద్దకు వచ్చే వారి కన్నీరు తుడిచి ఆనందాన్ని అందించే ప్రార్ధన చేసి వేలాది మంది విశ్వాసుల కుటుంబాల్లో వెలుగులు నింపినా మహా సేవా నాయకుడు సేవకులు సత్యనారాయణ. నెల ఈనిందా అన్నట్లు వచ్చిన జన సందోహం మచిలీపట్నం సేవకుల సేవ చరిత్ర లో మైలురాయి గా మిగిలింది. తమకు దైవజనులు సత్యనారాయణతో వున్న అనుబంధాన్ని నెమరవేసుకున్నారు. అన్ని అవయవాలు సక్రమంగా వుండి దేవుని సేవ చేయడానికి సకల సౌకర్యాలు వుండి కూడా దేవుని సేవ చేయడానికి బద్ధకిస్తున్న ఈ రోజుల్లో, డిజిటల్ సేవ చేస్తూ కోట్లలో అంధత్వం కలిగి దేవుని పై అమితమైన ప్రేమతో తమ పిల్లల్ని ప్రజలకు సేవ చేయడానికి ప్రేరేపించి పెంచిన పెంపకం ఎంతో ఆదర్శనీయం. దైవజనులు సత్యనారాయణ భౌతికంగా లేకపోయినా తన కుమారుడు వేలాదిమంది చేసిన సహాయ కార్యక్రమాల రూపం లో సజీవంగానే వున్నారు, వుంటారు అని తలంచుకుంటున్నారు ప్రజానీకం. ఒకరా ఇద్దరా వేల మంది నిరాశ్రయులకు ఆదరణ కల్పిస్తూ మంచి పోరాటం పోరాడాడు అని అనడంలో అతిశయోక్తి లేదు. ఎన్నో సవాళు ,, ఎన్నో కష్టాలు ఎన్నో అవమానాలు ఎదుర్కొని పోరాడి సేవ లో నిలబడిన తీరు తరతరాలకు మాదిరి జీవితం గా నిలిచిపోతుంది. మూడు రోజుల పాటుగా ప్రజల సందర్శనార్థం సత్యనారాయణ పార్థివదేహాన్ని వుంచగా చివరి చూపు చూడటానికి ఖండాలు, దేశాలు, రాష్ట్రాలు దాటి వేలాది మంది గా మచిలీపట్నం వైపుకు జనాలు కదిలిరావడం చూస్తే మతాలు ప్రక్కన పెట్టీ ప్రజలలో ఆయనకు వున్న అభిమానం మాటల్లో వర్ణించలేనిది. సత్యనారాయణ సాధించిన విజయాలు... మచిలీపట్నం లో విజయవంతమైన సేవకుడిగా మొదటి విజయం, టాలెంట్, చదువు, పేరు, డబ్బు వున్న తన కుమారుడైన కిరణ్ పాల్ ను బిజినెస్, జాబ్ వైపు కాక దైవ సేవ, ప్రజా సేవ వైపు నడిపించం రెండవ విజయం, మంచి కుటుంబాన్ని సంపాదించి తన ముందే తన కుమారుడిని ప్రజలు తమ తమ హృదయాలలో దేవుడిలా కొలుస్తూ, జన నిరంజనాలు పలకడం అతిపెద్ద విజయం. అన్ని సాధించి, దేవుని కోసం వేలాది మందిని సంపాదించి తుదకు తన యాత్రను ముగించారు దైవజనులు సత్యనారాయణ.

# ఎస్ ఆర్ ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ పై అవగాహన సదస్సు




**విజయవాడ పశ్చిమ ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎస్ఆర్ఆర్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డ్రగ్ రహిత ఆంధ్ర ప్రదేశ్ పైన అవగాహన సదస్సును స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో విజయవాడ వెస్ట్ వారు ఎస్ఆర్ఆర్ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. గంజాయి డ్రగ్ రహిత ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంతో, యువత మేలుకో, భవితను మలుచుకో, డ్రగ్స్ ను వదులుకో, డ్రగ్స్ రహిత సమాజం–సంక్షేమానికి సాంకేతం అని అసిస్టెంట్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఆఫీసర్ శ్రీ రామ శివ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్రగ్స్ రహిత సమాజాన్ని కోరుతుందని, దీనికి ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల పైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాలకి దూరంగా ఉండాలని, యువత దేశానికి పట్టుకొమ్మలని, సన్మార్గంలో పయనించాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, యువత దేశానికి ఎంతైనా అవసరమని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కొల్లేటి రమేష్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు మదకద్రవ్యాల పైన అవగాహన కార్యక్రమాల్ని విరివిగా కొనసాగించడం అభినందించదగ్గ విషయమని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం ఎన్ఎస్ఎస్ వారి బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్యూరో విజయవాడ వెస్ట్ సిఐ శ్రీనివాస రెడ్డి, ఎస్సై అల్లూరయ్య , కళాశాల పిడి డాక్టర్ డి యుగంధర్ , అధ్యాపకులు డాక్టర్ నవీన డాక్టర్ రాధిక ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీలో పాల్గొన్న కూటమి నాయకులు.



**మండవల్లి ఆగస్టు 1 (వార్తా ప్రభ)** .ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, మండవల్లి మండలం, భైరవపట్నం గ్రామం లో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కైకలూరు నియోజకవర్గ మాజీ మంత్రి మరియు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ సూచనలతో మండవల్లి మండల అధ్యక్షులు నారగాని వెంకట నాగేశ్వరరావు(కొండ), క్లస్టర్ ఇంచార్జ్ ముళ్ళపూడి సత్తిబాబు గారు, ఎంపీడీవో బేబీ శ్రీలక్ష్మి అధ్యక్షతన కైకలూరు నియోజకవర్గం కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, చాపరాల దుర్గాప్రసాద్ సమక్షంలో" ఎన్టీఆర్ భరోసా పింఛన్లు " పంపిణీ చేస్తున్న పంచాయితీ సిబ్బందితో పాల్గొన్నా మండవల్లి మండల ఎన్డీఏ నాయకులు. వారు మాట్లాడుతూ ఎలక్షన్లో నారా చంద్రబాబు నాయుడు గారు హామీ ఇచ్చిన మేరకు ఏప్రిల్ నెల నుండి పించన్ 4000 వేలు పెంచటం. చాలగొప్ప విషయం అని, గత ప్రభుత్వం లో 2000 వేలు ఉన్న పింఛను 3000 వేలు పెంచడానికి ఐదు సంత్సరాలు పట్టింది అని పింఛనిదారులకు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీలపాల నాగేంద్రరావు, గుంటూరు సత్యనారాయణ, గుడివాడ గణేష్, వీరవల్లి శివయ్య, చేకూరి కృష్ణ మోహన్, చల్లగుల్ల శ్రీనివాసరావు, గుమ్మడి స్వామి దాసు, సచివాలయం సెక్రటరీ ప్రభాకర్, ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ క్వారీల తవ్వకాలపై సమగ్ర విచారణ జరిపించాలి!

**– ముగ్గురి మరణానికి కారణమైన పరిటాల క్వారీలిపవన్ గ్రానైట్స్ మెటల్ వర్క్సును సీజ్ చేయాలి!! – భూగర్భ గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు కి వినతిపత్రం అందజేసిన – సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్.**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లాలో పరిటాల ఖిలేశపురం, దొనబండ, కేతనకొండ ప్రాంతాలలో అక్రమ క్వారీల తవ్వకాలపై సమగ్ర విచారణ జరిపించాలని ముగ్గురు కార్మికుల మరణానికి కారణమైన పరిటాల పవన్ గ్రానైట్స్ మెటల్ వర్క్సును సీజ్ చేయాలని సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ భూగర్భ గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు కి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాలలో ఉన్న పవన్ గ్రానైట్స్ మెటల్ వర్కర్స్‌కు చెందిన క్వారీలో ముగ్గురు ప్రమాదానికి గురై మరణించడం జరిగి ఈనాటికి నెల రోజులు కావస్తున్నా కనీస సహాయం ప్రభుత్వం నుంచిగాని, కమీషనర్ ఫర్ ఎంప్లాయిస్ కాంపెన్సేషన్ యాక్ట్ వారు ఆదేశించిన మేరకు కూడా అందలేదు. ఇది చాలా దురదృష్టకరం హెక్టారుకు హెక్టార్లు అక్రమ తవ్వకాలు సాగిస్తున్న క్వారీ మాఫియాను అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులయిన ఘనుల శాఖపై వున్నదని అధికారుల బాధ్యతా వైఫల్యమే ప్రమాదానికి కారణమని, సిపిఐ పోరాట ఫలితంగా సెంట్రల్ మైనింగ్స్ డైరెక్టర్ కంచికచర్ల, ఇబ్రహీంపట్నం మండలాలలోని క్వారీలలో తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రానైట్ క్వారీ యాజమాన్యాలు ఒక హెక్టారుకు అనుమతి పొంది అక్రమంగా తవ్వకాలు చేపడుతున్నారని, నాణ్యతా ప్రమాణాలు లోపించడం నాసిరకమైన జెలిటిన్స్ వినియోగించడం అర్హత, అనుభవంలేని కార్మికులతో పనులు చేపించడం కనీస భద్రతా చర్యలు చేపట్టకపోవడంవలన వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని విమర్శించారు. నిరంతరం పర్యవేక్షించాల్సిన అధికారులు క్వారీ యజమానులు ఇచ్చే మామూళ్ళ మత్తులో చోగుతున్నారని క్వారీ పరిసర ప్రాంతాలలో కనీస ప్రాధమిక ఆరోగ్య కేంద్రం, వైద్యసేవలు అందుబాటులో లేక ప్రమాద సమయాల్లో కార్మికుల ప్రాణాలు పోతున్నా జిల్లా అధికార యంత్రాంగం మొద్దునిద్ర నటిస్తుండడం బాధకరమని అన్నారు. ప్రభుత్వం నైతిక బాధ్యత వహించి చనిపోయిన కుటుంబాల వారికి 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని మరియు అక్రమ తవ్వకాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్రబాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుట్టి రాయప్ప, లంకా గోవిందరాజులు, జిల్లా సమితి సభ్యులు కొట్టు రమణారావు, ఎఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కారెపు కార్తీక్, యువజన నాయకులు సింగం శెట్టి మెహన్ ప్రసాద్, కె.రాజు, షేక్ మస్తాన్, సయ్యద్ భాష తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డిగూడెం లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ - నాగేశ్వరరెడ్డి



**రెడ్డిగూడెం ఆగస్టు 1(వార్తాప్రభ ప్రతినిధి )** రెడ్డిగూడెం లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణి కార్యక్రమం వేగవంతం గా జరిగింది. ఈ పంపిణీలో టీడీపి మండల అధ్యక్షులు నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఈ సమాధార్భంగా అయన మాట్లాడుతూ పెంచిన పింఛన్ 4000 పంపిణీలో పాల్గొనడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. పెంచిన పెన్షన్ అధికారంలోకి రాగానే అందజేయడం పట్ల చంద్రబాబు ప్రభుత్వానికే సాధ్యమైందని మండల టిడిపి నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమం లో వేణుగోపాలరెడ్డి, కిరణ్ రెడ్డి, బాబు (ఉప సర్పంచ్) , బాలకృష్ణ, కోటేశ్వరరావు, మురళి తదితరులు పాల్గొన్నారు..

# పింఛన్ పంపిణీ కార్యక్రమంలో కూటమి నాయకులు జక్కుల విజయకుమార్.



**కైకలూరు ఆగస్టు 1 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం, రాచపట్నం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ లో భాగంగా కైకలూరు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ సూచనల మేరకు, ఇంటింటికి పింఛన్ల కార్యక్రమం విజయవంతంగా చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బట్రాజు రాజేష్, జక్కుల విజయకుమార్, మాడెం కృష్ణారావు, మానికొండ రాజారావు, బోడావుల ప్రసాద్, సచివాలయ సిబ్బంది మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న గొప్ప నాయకుడు సీఎం చంద్రబాబు.

**– మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బల్లారాజు.**

**కలిదిండి ఆగస్టు 1 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కలిదిండి మండలం మట్టగుంట గ్రామం లో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కైకలూరు నియోజకవర్గ – శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ సూచనలతో " ఎన్టీఆర్ భరోసా పింఛన్లు " పంపిణీ చేస్తున్న పంచాయితీ సిబ్బందితో పాల్గొన్నా కలిదిండి మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బళ్ళ



రాజు. ఆయన మాట్లాడుతూ ఎలక్షన్లో నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ఏప్రిల్ నెల నుండి పించన్ 4000 వేలు పెంచటం, చాలగొప్ప విషయం అని, గత ప్రభుత్వం లో 2000 వేలు ఉన్న పింఛను 3000 వేలు పెంచడానికి ఐదు సంత్సరాలు పట్టింది అని పింఛనిదారులకు తెలియజేసినారు. రానున్న రోజులలో ఎస్సీ ఎస్టీలకు కూడా 50 సంవత్సరాలకే పింఛన్లు ఇచ్చే విధంగా నానాహదాలు సిద్ధమవుతున్నాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మట్టగుంట ఎనిమిదో వార్డ్ నెంబర్ మందపాటి పెంటయ్య. సిరింగి నాగబాబు. నేలపాటి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణ మందు పిచికారి పాల్గొన్న సర్పంచ్ కట్ట నాగరాజ్ గౌడ్.



**కైకలూరు ఆగస్టు 1 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం, ఆచవరం గ్రామంలో ఆచవరం సర్పంచ్ కట్ట నాగరాజ్ గౌడ్ మరియు పంచాయతీ కార్యదర్శి వినయ్ రవి కిరణ్ ఆధ్వర్యంలో ఆచవరం గ్రామము అంతట అబేత్ ద్రవాన్ని దోమల మందు పిచ్చికారి చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం , ఇంజినీరింగ్ అసిస్టెంట్, ఆశా వర్కర్లు మరియూ గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏపిలోని ఎస్.సి.ఎమ్ నగరాల పురోగతి, నిధుల కేటాయింపు పై ప్రశ్నించిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

**విజయవాడ ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్మార్ట్ సిటీస్ మిషన్ (ఎస్ సి ఎమ్)ను కేంద్ర ప్రభుత్వం ఎప్పటి వరకు కొనసాగించాలనుకుంటుంది.? ఈ ఎస్.సి.ఎమ్ ను ఏమైనా కొత్త కార్యక్రమాలతో భర్తీ చేయాలనుకుంటున్నారా? అనే ప్రశ్నలను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ గురువారం పార్లమెంట్ లో ప్రశ్నోత్తరాల సమయంలో గృహనిర్మాణం, పట్టణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి తోఖాన్ సాహు ను ప్రశ్నించారు. అలాగే ఈ ఎస్.సి.ఎమ్ ఎప్పటి నుంచి అమల్లో వుంది? ఎపిలో ఎస్.సి.ఎమ్ కింద ఎన్ని నగరాలు వున్నాయనే వివరాలు? ఆ నగరాల్లో అమలైన సౌకర్యాలు, ప్రాజెక్టులు, ఆర్థిక కేటాయింపు, పురోగతి వివరాలు తెలియజేయాలంటూ ప్రశ్నించారు. దీనికి గృహనిర్మాణం, పట్టణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి తోఖాన్ సాహు బదులిస్తూ 25 జూన్, 2015వ తేదీ నుంచి అమల్లోకి వచ్చిన ఎస్.సి.ఎమ్ 2025 మార్చి 31 వరకు అమల్లో వుంటుందని తెలిపారు. ఈ మిషన్ కింద దాదాపు 100నగరాలు వుండగా, అందులో ఎపి నుంచి కాకినాడ, తిరుపతి, అమరావతి వున్నాయని తెలిపారు. ఎస్.సి.ఎమ్ కింద ఎంపికైన నగర ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులు, సౌకర్యాల ప్రాధాన్యత నిర్ణయిస్తారని వివరించారు. ప్రస్తుతం ఎస్.సి.ఎమ్ ను ఎలాంటి కొత్త కార్యక్రమంలో భర్తీ చేయాలనే ప్రతిపాదన లేదని వివరించారు. ఇక ఎపిలో ఎస్.సి.ఎమ్ కింద ఎంపికైన అమరావతి లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూ.1,048 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయగా, 779.29 కోట్ల రూపాయలు వినియోగించినట్లు చెప్పారు. అలాగే 20 ప్రాజెక్టులు గాను, 14 ప్రాజెక్టులే పూర్తి చేసినట్లు తెలిపారు. కాకినాడలో రూ.978 కోట్లుకి గాను రూ.783.57 కోట్లు, తిరుపతి లో రూ.578 కోట్లకి గాను రూ.574 కోట్లు, విశాఖపట్టణం లో రూ.986 కోట్లకి గాను, 838.47 రూపాయలు వినియోగించినట్లు తెలియజేశారు. ఎపిలో మొత్తం 281 ప్రాజెక్టులు గాను, 234 ప్రాజెక్టులు మాత్రమే పూర్తి చేసినట్లు వివరించారు. అలాగే ఎపిలో రూ.3,590.80 కోట్ల నిధులు విడుదల చేయగా, రూ.2,975.35 కోట్ల నిధులు మాత్రమే వినియోగించినట్లు తెలిపారు.

## వేల్పూరి శేషగిరిరావుకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్.



**: కైకలూరు ఆగస్టు 1 (వార్తా ప్రభ)**కైకలూరు వైస్సార్సీపీ మాజీ శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు ఈ రోజు ఉదయం కైకలూరు మండలం ఆటపాక లో స్వర్గస్తులైన వేల్పూరి శేషగిరి రావు భౌతిక కాయమును సందర్శించి, పూల మాల వేసి,ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వీరితో పాటు సింగంశెట్టి రాము, వేల్పూరి మోహనరావు, వేల్పూరి పెద కాపు, ముక్కెళ్ళ పెద్దిరాజు, వేల్పూరి సత్యనారాయణ, చింత వెంకటేశ్వరరావు, వేమన నాగరాజు, తోట నాని, వాడరేవుల సూర్యనారాయణ, వేల్పూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా భవనము ఏర్పాటు చేయాలని శంభీపూర్ క్రిష్ణ కు వినతి...

**దుండిగల్ ఆగస్టు 01 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో గురువారం మల్లంపేట్ గ్రామానికి చెందిన మహిళలు వారికి డ్వాక్రా మహిళా భవనము ఏర్పాటు చేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మల్లంపేట్ గ్రామంలో సుమారు 45 డ్వాక్రా సంఘాలు ఉన్నాయని తెలుపుతూ ప్రతి గ్రూప్ కి పది మంది చొప్పున 450 మంది వరకు ఉన్నారని తెలియజేశారు. ఇందుకుగాను ప్రతి నెల వారు సమావేశాలు నిర్వహించుకోవడాకి సరైన చోటు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఆయనకు తెలియజేశారు. ఇందుకు ఆయన స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ మహిళలు పార్వతి, జ్యోతి, వినోద, విజయలక్ష్మి, సంగీత, సంతోష, ప్రేమలత, కుమారి, నర్సమ్మ, ప్రియాంక, సత్యవతి, అమరావతి, శారద, అశ్విని, లక్ష్మి, కళావతి, ప్రభావతి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కొలన్ కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 01 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వైస్ ఎంపీపీ కొలన్ కృష్ణ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి , ఎన్ ఎం సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, 18 వార్డ్ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, శామీర్ పెట్ ప్రకాష్ రావు, కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ మల్లికార్జున్ రెడ్డి, కాసాని సుధాకర్ ముదిరాజ్, వీరేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు,

**జవహర్ నగర్,ఆగస్టు, 01:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ చంద్రపురి కాలనీలో బుడిగే సవిత శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, జన్మదిన వేడుకలను స్కూల్ పిల్లలతో కలిసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ పిల్లలకు నోట్ బుక్స్ టిఫిన్ బాక్స్ లు స్వీట్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ చిన్నారులతో కలిసి నా పుట్టినరోజు వేడుకలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ బాబా శ్రీమన్నారాయణ, మాధవి, మహేశ్వరి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయకుండా అడ్డుకున్న పోలీసులు

### మహిళ ఎమ్మెల్యేల పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి - కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి



**అడ్డ గూడూరు : ఆగస్టు1( వార్త ప్రభ)** అసెంబ్లీలో బిఆర్ఎస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం నాడు బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో అడ్డగూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న ప్రయత్నంలో పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అసెంబ్లీ సమావేశాలు చాలా హుందాగా నిర్వహించారన్నారు. అసెంబ్లీలో మహిళ ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలన్నారు . ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బేషరతుగా మహిళ ఎమ్మెల్యేలకు క్షమాపమని చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శనాల అంజయ్య, చిప్పలపల్లి మహేంద్ర నాథ్, పూలపల్లి జనార్దన్ రెడ్డి, పొన్నాల వెంకటేశ్వర్లు, చౌగోని సత్యం గౌడ్, నాగులపల్లి దేవగిరి, మాదాను ఆంతోని, గజ్జెల్లి రవి, పరమేష్ , బాలెంల పరుశురాములు, బాలెంల అరవింద్, గూడపు నరేష్, తాళ్లపల్లి కృష్ణ, పయ్యావుల రమేష్, పోలేపాక అబ్బులు, మందుల కిరణ్, బాలెంల మల్లేష్, బాబురావు, నరేష్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ బిడ్డల చిరకాల పోరాటానికి ఫలితం దక్కింది

### -ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు



**. విస్సన్నపేట ఆగష్టు 01, (వార్తప్రభ ప్రతినిధి)**ఎస్ సి వర్గీకరణ తీర్పును స్వాగతిస్తూ 30 సంవత్సరాల మాదిగల చిరకాల పోరాటానికి పోరాటయోధుడు మంద కృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వానికి ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు గొర్రె లాజర్, మాజీ సర్పంచ్ పల్లెపాం లక్ష్మయ్య తదితరులు ధన్యవాదాలు తెలిపారు. చరిత్రలో మరపురాని మధురమైన మరువలేని మహోన్నతమైన రోజు ఇది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కేకు కట్ చేసి సంబరాలు జరిపారు. కిరణ్ కృష్ణ చైతన్య బిజెపి నాయకులు బాబు కొండలరావు తదితరులు పాల్గొన్నారు

## నిమ్రా ఊపిరితిత్తుల క్యాన్సర్ పై అవగాహన సదస్సు



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 01 (వార్తా ప్రభ ప్రతినిధి):–** స్థానిక నిమ్రా ఫార్మసీ కళాశాలలో గురువారం నాడు ఊపిరితిత్తుల కాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఒమేగా హాస్పిటల్ డాక్టర్ ఎన్ వి ఎస్ ప్రవీణ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కాన్సర్ వల్ల మన శరీరంలో తిరిగే మార్పులను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం వలన మెరుగైన ఫలితాలు పొందవచ్చునని తెలిపారు. తీసుకోవలసిన నివారణ చర్యలు, జాగ్రత్తలను విద్యార్థినీ విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జనార్దన్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కోలా విజయ రాజేశ్వరి, అధ్యాపకులు ప్రియాంక, శాంతిశ్రీ, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళ్లపాలెం డాక్టర్ వర్ధంతి వేడుకలు.

**కైకలూరు ఆగస్టు 1 (వార్తా ప్రభ)** వైద్య వృత్తికే వన్నె తెచ్చినటువంటి పేదల డాక్టర్ బత్తిన నరసింహారావు (కాళ్ళపాలెం డాక్టర్) 4వ వర్ధంతి వేడుకలు, గురువారం మండలంలోని వరాహపట్నం అగ్రహారం నందు ఘనంగా నిర్వహించారు. ముందుగా కాళ్ల పాలెం డాక్టర్ విగ్రహానికి గ్రామస్తులు చిల్లి ముంత నాగరాజు (రాజా ), చిల్లిముంత గణపతి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యో నారాయణో హరి అన్న పదానికి నిలువెత్తు నిదర్శనం కాళ్లపాలెం డాక్టర్ అన్నారు. వైద్యాన్ని వ్యాపారంలా కాకుండా సేవా దృక్పథంతో ఎందరో నిరుపేదల ప్రాణాలు కాపాడారని గుర్తు చేశారు. ఆయన మనకు దూరమై నాలుగేళ్లయిన ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించారని తెలిపారు. కార్యక్రమంలో మారగాని గణపతి, బత్తినసత్యనారాయణ, గ్రామ పెద్దలు చిలుముంత వీర వెంకట మోహన్ రావు,వెంకట్ నాగేశ్వరావు,పెద్ద సోమయ్య, బుసనబోయిన నాంచారయ్య, వేంపటి రామలింగ శాస్త్రి, ఆల్ల మురళి కృష్ణ,కట్టా నాగరాజు, పడమట శివ, రామకృష్ణ, పడమట చంద్రం, ఇతర పెద్దలు, అభిమానులు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రత ద్వారా దోమల వృద్ధిని అరికట్టాలి -చంద్ర రెడ్డి



**కూకట్ పల్లి, ఆగస్టు1(వార్తాప్రభ):**ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకుంటూ దోమల వృద్ధిని అరికట్టాలని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి , ప్రాజెక్ట్ అధికారి ఇంద్రసేన లు తెలిపారు. కూకట్ పల్లి సర్కిల్ జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో దోమల నివారణ .వాటి ద్వారా వ్యాపించే వ్యాధులపై నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమ ర్యాలీని వారు ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి సిబ్బంది, మహిళ మండలి సిబ్బంది , స్థానిక నేతలు, మహిళల తో కలిసి విధుల్లో తిరుగుతూ స్థానికులకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరల్లో నిండే వ్యర్థ నీటిని వెంటవెంటనే తొలగించాలన్నారు. మురుగు నీటితో దోమలు వృద్ధి చెందుతాయన్నారు. ఇంట్లో పేరుకుపోయే చెత్తాచెదరాన్ని నిత్యం ఇంటిముందుకు వచ్చే చెత్త రీక్షాల్లో వేయాలన్నారు. దోమకాటు ద్వారా వచ్చే రోగాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు ముందుగానే జాగ్రత్తలు పాటించాలని వారు సూచించారు. ర్యాలీలో పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఉట్ల చంద్రారెడ్డి, ప్రాజెక్టు ఆఫీసర్ ఇంద్రసేనా , సీఓ సుజాత, ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షురాలు టి. పద్మావతి, వి. శోభరాణి, రేణుక , పి.లక్ష్మి, కె.పద్మ, ఏ.వెంకటలక్ష్మీ, ఎస్.సులొచన ఎంటోమొలజీ సిబ్బంది నరేష్ , ఆర్పిలు రాణి, స్వర్ణ, స్వాతి, స్వప్న, సరిత, సంగీత, ప్రమీల, రమాదేవి, పద్మావతి, కవిత, రాధ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు ఆరోగ్య ప్రదాయిని

### ఆగస్టు 1న ప్రారంభమైన ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తల్లిపాలు బిడ్డకు ఆరోగ్య ప్రదాయిని అని.. బిడ్డకు తల్లిపాలను మించిన శ్రేయస్కరం మరొకటి లేదని పేర్కొంటూ గురువారం ప్రారంభమైన ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన అన్నారు.గురువారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు (ఆగస్టు 1–7) ప్రారంభమైన సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన మాట్లాడుతూ అంతరాలను పూరించి తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహిద్దాం.. ఇతివృత్తంతో ఈ ఏడాది ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు జరుగుతున్నాయని వివరించారు. తల్లిపాల వారోత్సవాల ఔన్నత్యాన్ని తెలియజేయడం, తల్లిపాలు ఇవ్వడంలో అపోహలను తొలగించడం, క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశాలు ప్రత్యేక సెషన్లతో అవగాహన కల్పించడం, అంగన్వాడీ కేంద్రాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాల నిర్వహణ, 2కే ర్యాలీలు, గృహ సందర్శనలు, ర్యాలీలు వంటివి ఈ వారోత్సవాల సందర్భంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాలు జరుగుతాయన్నారు. ఆసుపత్రుల్లో బాలింతలకు, గర్భిణీలకు తల్లిపాలపై అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు. తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని.. తల్లిపాలలో రోగనిరోధక శక్తి అధికంగా ఉంటుందన్నారు. బిడ్డకు జన్మనిచ్చిన తల్లి శారీరక, మానసిక స్థితిని అర్థం చేసుకొని భర్త, కుటుంబ సభ్యులు ఆమెకు తోడుగా నిలవాలని కలెక్టర్ సృజన పిలుపునిచ్చారు. జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిలో జరిగే ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు విజయవంతమయ్యేలా జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ అధికారిణి జి.ఉమాదేవి కృషిచేస్తున్నారు.

## నూతనంగా ఆరెంజ్ ఫోటో స్టూడియో ప్రారంభోత్సవం



**నిజాంపేట్ ఆగస్టు 01 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి లో నూతనంగా ఆరంజ్ ఫోటో స్టూడియో ను గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పద్మ రావు, కొలన్ మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య ప్రత్యేక డ్రైవ్ పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి శివప్రసాద్ యాదవ్



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 1 (వార్తా ప్రభ ప్రతినిధి):–** మండల పరిధిలోని గుంటుపల్లిలో పారిశుధ్య ప్రత్యేక డ్రైవ్ ను ఎన్టీఆర్ జిల్లా పంచాయతీ అధికారి ఎన్.వి.శివ ప్రసాద్ యాదవ్ గురువారం పరిశీలించారు. పారిశుధ్య కార్మికులు చేస్తున్న పనులను పర్యవేక్షించారు. వారికి పలు సూచనలు చేశారు. పారిశుధ్యం విషయంలో అజాగ్రత్తగా ఉండొద్దన్నారు. ఎక్కడా చెత్తాచెదారం నిల్వ ఉండకుండా చూడాలన్నారు. డ్రెయిన్ల పూడికలు తీసి మురుగు నీరు పారే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి.మునేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అందరి సమన్వయంతో సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణ

- వీడ్కోలు ఎమ్మార్వో రాజు



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 01(వార్తా ప్రభ ప్రతినిధి):–** 2024 సార్వత్రిక ఎన్నికల్లో అందరూ కలిసి సమన్వయంతో పనిచేసి సమర్థవంతంగా నిర్వహించామని ఇబ్రహీంపట్నం తాసిల్దార్ రాజు తెలిపారు.మండల తహసిల్దార్ గా పనిచేసిన ఎల్.ఎన్ వి ఎస్ రాజు సాధారణ బదిలీ పై వెళుతున్నారు. ఆయన బదిలీ సందర్భంగా ఇబ్రహీంపట్నం రెవిన్యూ అధికారులు ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు.తహసిల్దార్ దంపతులను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రాజు మాట్లాడుతూ మండల పరిధిలోని పని చేస్తున్న రెవిన్యూ అధికారులు, సిబ్బంది సమన్వయం తో పనిచేశారని ఫలితంగా సార్వత్రిక ఎన్నికలు సైతం విజయవంతంగా పూర్తి చేసుకున్నామని గుర్తు చేశారు. రెవిన్యూ, సంబధిత సేవలను ప్రజలకు చేరువ చేయడం లో అధికార యంత్రాంగం పనితీరు ప్రశంసనీయం అన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న అధికారులు, వీ ఆర్ వో,ఇతర సిబ్బంది మరింత విలువైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మహేష్, ఆర్ ఐ గోపి, వీ ఆర్ వో సంఘం అధ్యక్షుడు వీర్ల వెంకటేశ్వరరావు, రెవిన్యూ ఉద్యోగులు, సచివాలయం అధికారులు పాల్గొన్నారు.

## కుళ్లిపోయిన స్థితిలో మృతదేహం లభ్యం.



**కూకట్ పల్లి, ఆగస్ట్ 1 (వార్తాప్రభ):** చెరువులో కుళ్లిపోయిన స్థితిలో ఓ మృతదేహం లభించడం కూకట్‌పల్లిలో కలకలం రేపింది. ఆ మృతదేహం గుర్తు తెలియని పరిస్థితిలో కనిపించింది. కూకట్‌పల్లి మూసాపేట్‌లోని మైసమ్మ చెరువు సమీపంలోని పొదల్లో గురువారం దుర్వాసన వెదజల్లుతుండడంతో స్థానికులు పరిశీలించారు. అక్కడకు వెళ్లి పరిశీలించగా కుళ్లిపోయిన స్థితిలో ఓ వ్యక్తి మృతదేహం కనిపించింది. వెంటనే కూకట్‌పల్లి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు చెరువు ప్రాంతానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహం పూర్తి స్థాయిలో కుళ్లిపోయి ఉండడంతో ఎవరిదో గుర్తించే పరిస్థితి లేదు. కాకపోతే అతడి కుడి చేతి ముంజేయిపై “బీ” అనే అక్షరంతో పచ్చబొట్టు ఉంది అని పోలీసులు తెలిపారు. మృతుడి వయసు సుమారు 30-35 ఏళ్ల వయసు ఉంటుందని గుర్తించారు. మృతుడి సంబంధితులు ఎవరైనా ఉంటే తమను సంప్రదించాలని పోలీసులు తెలిపారు. బాధితులు ఎవరైనా ఉంటే 8712663145, 9490617123లో సంప్రదించాలని సూచించారు.

## జిలానీ గారి వర్ధంతి సందర్భంగా చీరల పంపిణీ

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 01 (వార్తా ప్రభ ప్రతినిధి):–**కొండపల్లి పట్టణం హజరత్ సయ్యద్ షా బుఖారి బాబా వారి ఆస్థాన పీఠాధిపతి అల్తాఫ్ బాబా తండ్రి సీనియర్ మైనార్టీ నాయకులు షేక్ జిలాని ప్రథమ వర్ధంతి సందర్భంగా చీరల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనార్టీ అభివృద్ధికి జిలాని చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన అధికార ప్రతినిధి అక్కల రామ్మోహన్ రావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు గంజాయి ముఠా అరెస్టు

● గంజాయి, టాబ్లెట్లు, రసాయనం బాటిళ్లు స్వాధీనం



**కాకినాడ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** కాకినాడ నగరంలో గంజాయిని సరఫరా చేస్తున్న ముగ్గురు ముఠా సభ్యులను కాకినాడ వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. వీరి వద్ద నుండి ఆరున్నర కేజీల గంజాయి, 48 గంజాయి రసాయన బాటిళ్లు, 150 స్ట్రిప్పులున్న 4500 టాబ్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి నిందితులను కోర్టులో రిమాండ్కు పంపించినట్లు కాకినాడ డీఎస్పీ డాక్టర్ కే హనుమంతరావు తెలిపారు. ఈ గంజాయి ముఠాకు సంబంధించిన వివరాలను కాకినాడ డీఎస్పీ కే హనుమంతరావు తన కార్యాలయంలో విలేకరులతో సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ హనుమంత రావు మాట్లాడుతూ కాకినాడ జగన్నాథపురం మామిడిపల్లి వారి వీధికి చెందిన షేక్ ఇస్మాయిల్, షేక్ మౌలాలి, అల్లూరి సీతారామరాజు జిల్లా జి మాడుగుల మండలం గొప్పులపాలెం గ్రామానికి చెందిన జగ్గందొర కొండబాబులు బీహార్ రాష్ట్రానికి చెందిన ఒక వ్యక్తి నుండి గంజాయి కొనుగోలు చేసి కాకినాడ నగరంలో ఉన్న యువతకు అలవాటు చేసి వాటిని అధిక మొత్తంలో విక్రయించి డబ్బులు సంపాదిస్తున్నారన్నారు. కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బాధ్యతలు చేపట్టి నుండి గంజాయికి అడ్డుకట్ట వేయాలనే లక్ష్యంతో బృందాలను ఏర్పాటు చేశారన్నారు. అప్పటినుంచి గంజాయి అమ్మకం, కొనుగోలు దారులపై నిఘా పెట్టడంతో కాకినాడ వన్ టౌన్ పరిధిలో కమర్షియల్ రోడ్డులో ఉన్న బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద గంజాయి విక్రయదారులు ఉన్నారని తమకు సమాచారం వచ్చిందని అక్కడ షేక్ ఇస్మాయిల్, షేక్ మౌలాలి, జగ్గందొర కొండబాబులను అరెస్టు చేసామని డిఎస్పీ చెప్పారు. ఇంకా ఈ కేసుకు సంబంధించి మత్తు పదార్థాలు ఇచ్చిన బీహార్ రాష్ట్రాన్ని వ్యక్తిని అరెస్ట్ చేయాల్సి ఉందని డీఎస్పీ చెప్పారు. ముద్దాయిలను పట్టుకోవడంలో ప్రత్యేక కృషిచేసిన వన్టౌన్ సీఐ వి సురేష్ బాబు, క్రైమ్ సీఐ చిట్టిబాబులను డీఎస్పీ అభినందించారు. తాను కాకినాడ డీఎస్పీగా సుమారు ఆరు నెలల పాటు పదవీ బాధ్యతలు విజయవంతంగా చేపట్టానని ఈ సందర్భంగా బదిలీపై వెళ్లడం ఆనందం కలిగించిందని హనుమంతరావు చెప్పారు.

# విధి నిర్వహణలో అంకితభావం

● ఆస్పత్రిలో బెడ్ పై ఉన్న వ్యక్తి కి పెన్షన్ అందజేసిన డిజిటల్ అసిస్టెంట్ లక్ష్మణ్

● మరోసారి మానవత్వాన్ని చాటుకున్న పంచాయతీ సెక్రటరీ బసవలింగేశ్వరరా వు



**జి.కొండూరు,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా,జి. కొండూరు మండలం,జి.కొండూరు గ్రామ సచివాలయం-1 డిజిటల్ అసిస్టెంట్ లక్ష్మణ్ తన విధి నిర్వహణలో అంకిత భావం చూపించాడు.అనారోగ్యంతో విజయవాడ లో ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో బెడ్ పై చికిత్స పొందుతున్న పెన్షన్ దారుడికి లక్ష్మణ్ స్వయంగా వెళ్లి ఫించన్ సొమ్ము అందజేశారు.గ్రామానికి చెందిన పజ్జూరు వెంకటేశ్వరరావు (కల్లు గీత కార్మికుడు) కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ విజయవాడ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న గ్రామపంచాయతీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వర రావు మరోసారి తన మానవత్వం చాటుకున్నారు.ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న లబ్ధిదారుడు వెంకటేశ్వర రావు కు పెన్షన్ సొమ్ము అందజేయాలని గ్రామ సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ లక్ష్మణ్ కు చెప్పడంతో ఈనెల 1వ తేదీ గురువారం లక్ష్మణ్ ఆసుపత్రి కి వెళ్లి పింఛన్ సొమ్ము రూ.4000 లు అందజే శారు. మానవత్వంతో అంతదూరం వెళ్లి పెన్షన్ అందజేసిన లక్ష్మణ్ ను పలువురు ప్రశంసించారు.గత నెలలో కూడా ఇదే రీతిలో విజయవాడ ఓ ప్రైవేట్ఆసుపత్రి లో ఐ సి యు లో ఉన్న పజ్జూరు కొండలరావు కు ఇంజనీరింగ్ అసిస్టెంట్ స్మిత రాజ్ గ్రామపంచాయతీ కార్యదర్శి బసవలింగేశ్వరరావు సూచనల మేరకు ఆసుపత్రికి వెళ్లి పెన్షన్ సొమ్ము రూ.7000 లు అందజేసిన విషయం తెలిసిందే.

# పసిపిల్లలకు తల్లిపాలే శరణ్యం

● ప్రారంభమైన తల్లిపాల వారోత్సవాలు



**పెడన,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ఈనెల 1వ తేదీ నుంచి వాడవాడల ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. స్త్రీ శిశు సంక్షేమ శాఖ (ఐ సి డి ఎస్) ఆధ్వ ర్యంలో ఈనెల 7వ తేదీ వరకు ఈ కార్యక్ర మాలు జరగనున్నాయి. ఆయా గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలలో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను గురించి బాలింతలు గర్భిణీలకు సంబంధిత శాఖ అధికారులు సిబ్బంది వివరిస్తున్నారు. రెండు సంవత్సరాలు నిండే వరకు పసి పిల్లలకు తల్లిపాలను ఇవ్వవలసిన అవసరం ఉందని ఆ శాఖ సిడిపిఓ లు సముద్రవేణి గ్లోరీ అవగాహన కల్పిస్తున్నారు. తల్లిపాల సంస్కృతి గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు. డబ్బా పాల వల్ల అనేక అనర్థాలు ఉన్నాయని తెలిపారు. పట్టణంలోని రెండవ సచివాలయం పరిధిలో లో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ అబ్దుల్ ఖయ్యూమ్( హన్ను ) సూపర్వైజర్ కల్పవల్లి పాల్గొన్నారు. బందరు మండలం తాళ్లపాలెం పంచాయతీ కంసాలి పాలెం లో కూడా తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపర్వైజర్ ఏ లక్ష్మి తో పాటు అంగన్వాడి కార్యకర్తలు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు. పెడన మండలం ఉరివి గ్రామం లో జరిగిన కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లతో పాటు పలువు విద్యార్థులు కూడా పాల్గొన్నారు.

# సేవా దృక్పథం , క్రమశిక్షణ పెంపొందించేందుకు బిఎస్ జి తోడ్పడుతుంది: గవర్నర్ వనం శ్రీనివాసరావు

● ఘనంగా వరల్డ్ స్కార్ఫ్ డే



**కాకినాడ రూరల్,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** విద్యార్థులలో సేవా దృక్పథం క్రమశిక్షణ పెంపొందించేందుకు భారత స్కాట్ అండ్ గైడ్స్ తోడ్పడుతుందని అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ వనం శ్రీనివాసరావు అన్నారు. కాకినాడ రూరల్ నడకుదురు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వరల్డ్ స్కార్ఫ్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అలయన్స్ క్లబ్, స్వాతి హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వరల్డ్ స్కార్ఫ్ డే సందర్భంగా ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యనభ్యసించడంతో పాటు బి ఎస్.జి.లో ప్రవేశం పొందాలని సూచించారు. ఈ సందర్భంగా భారత స్కాట్ అండ్ గైడ్ ప్రవేశంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు స్కార్ఫ్ అండ్ బ్యాడ్జి బహుకరణ చేసారు. అనంతరం క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో క్లబ్ సభ్యులు,విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఎస్.ఎస్.బేగం, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంవివిఎస్.నారాయణ, జిల్లా జాయింట్ సెక్రటరీ డివిఎస్ఎస్.లక్ష్మి(గైడ్ విభాగం), పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.మురళీబాబు, పెంకె గోవింద రాజులు, దుర్గ సుభద్ర ,కె.సతీష్ ,ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ గ్రహీత మౌనిక కు సన్మానం



**అమలాపురం,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** అమలాపురం మహిళా జూనియర్ కళాశాలలో అధ్యాపకురాలుగా పనిచేస్తున్న జీడిగుంట మౌనిక జంతు శాస్త్ర విభాగంలో ఇటీవల పీహెచ్ డి పట్టా పొందటం జరిగింది. గురువారం కళాశాల ప్రాంగణం లో ప్రిన్సిపల్ కోటిలింగం కవల అధ్యక్షతన ఆమెను ఘనంగా సన్మానించారు. కళాశాల తెలుగు అధ్యాపకుడు ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాలలో మౌనిక అధ్యాపకురాలుగా పనిచేస్తూ పీహెచ్ డీ పట్టా పొందటం పట్ల కళాశాలకే గర్వకారణమని అన్నారు. ఆమె భర్త ములపర్తి శ్రీనివాసరావు అమలాపురం కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపల్ కె శిరీష. అధ్యాపకులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సంబరాలు



**అమలాపురం,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ఎంఆర్ పీఎస్ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట అనంతరం రాష్ట్రాలకు వర్గీకరణ చేసే హక్కు ఉందని దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బుద్ధ విహార్ సెంటర్లో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఊరేగింపుగా గడియారపు స్తంభం చేరుకుని భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చత్రపటానికి పాలాభిషేకం చేశారు. కోనసీమ దండోరా మాజీ అధ్యక్షుడు గంపల సత్య ప్రసాద్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆకుమర్తి ఆశీర్వాదం మాదిగ, దూరి రాజేష్ మాదిగ,కొల్లి సూర్యారావు మాదిగ,మల్లవరపు సత్తిబాబు మాదిగ, గంపల దుర్గాప్రసాద్ మాదిగ, మిరియాల అశోక్, ఆకుమర్తి రమేష్, తోత్తరమూడి ప్రభాకర్, గంపల గోవింద్ మాదిగ, ఆకుమర్తి శ్రీను మాదిగ, మందా దుర్గారావు, కంకిపాటి వెర్రిబాబు మాదిగ, నూటీ కుర్తి మూర్తి, పాపగంటి కోటేష్ మాదిగ, ఆకుమర్తి రాజు మాదిగ, గంపల శివమణి మాదిగ, మల్లవరపు రాజు మాదిగ, బొమ్మి ఏసు మాదిగ , దువ్వా సత్తిబాబు మాదిగ, గంపల మేరీ మాదిగ మిరియాల యేసు మాదిగ, చోడే ధర్మ మాదిగ, పెదపూడి తిరుపతి కదా దావీదు మాదిగ, భారతీయ జనతా పార్టీ నుండి సీనియర్ నాయకులు ఆర్.వి నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు,జిల్లా ఉపాధ్యక్షుడు దూరి రాజేష్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఆకుమర్తి బేబి రాణి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుమర్తి కోకిల,యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు శివాజీ పాల్గొన్నారు.

# 55 రోజుల్లో రెండోసారి పెన్షన్ పంపణీతో ప్రజల్లో ఆనందాల వెల్లువ..



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంగా ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి గ్రామ పార్టీ అధ్యక్షుడు లంక సురేంద్ర మోహనబేనర్జీ, టీడీపీ రాష్ట్ర నాయకులు గుండపనేని ఉమావరప్రసాద్, సర్పంచ్ పిల్లా అనిత రామరావు, ఉపసర్పంచ్ లంక అజయ్ కుమార్ , ఎంపిటీసీ అమృతపల్లి సూర్యనారాయణ పాల్గొన్నారు. తెల్లవారుజామున ఉదయం 5 గంటలకే పంచాయతి సెక్రటరి గ్రేడ్ - 4 చిలకంటి సత్యనారాయణ ప్రసాద్ , వెల్ఫేర్ అసిస్టెంట్ రామకృష్ణ పండులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం లంకసరేంద్ర మోహనభేనర్టి మాట్లాడుతూ మాటకు కట్టుబడి పెంచిన పెన్షన్లను అందజేస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతోందన్నారు. ప్రజల మధ్య పండగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం టీడీపీ రాష్ట్ర నాయకులు గుండపనేని ఉమావరప్రసాద్ మాట్లాడుతూ పేదల కోసం పరితపిస్తున్న సీఎం చంద్రబాబు అని లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం ప్రస్ఫుటంగా కనబడుతోందన్నారు. అనంతరం ఉపసర్పంచ్ లంక అజయ్ , ఎంపిటీసీ అమృతసూర్యానారాయణ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా చరిత్రలో నిలవబోతున్నదని వికలాంగులు, వితంతువులు, వృద్ధులకు ప్రభుత్వం మనోధైర్యం కల్పిస్తోందన్నారు. 55 రోజుల్లో రెండోసారి పెన్షన్ పంపిణీతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని మండాది రవీంద్ర పలువురు పార్టీ నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు లంకసురేంద్ర బాబు మోహన భేనర్జి, టీడీపీ రాష్ట్ర నాయకులు గుండపనేని ఉమావరప్రసాద్ , సర్పంచ్ పిల్లా అనిత , ఉపసర్పంచ్ లంక అజయ్ కుమార్, ఎంపీటీసీ అమృతపల్లి సూర్యనారాయణ, తెలుగుయువత జిల్లా కార్యదర్శి మండాది రవీంద్ర , గుండపనేని వేణుగోపాల్, నళీని కాంత్ , చిలకంటి వెంకటరత్నం, రాయి సుబ్రహ్మణ్యం పలువురు పాల్గొన్నారు.

# యునైటెడ్ ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు భాగ్యరాజ్ కి ఘనసత్కారం



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ కి చెందిన యునైటెడ్ ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ సేవా సంస్థ అధ్యక్షులు బొల్లెద్దు భాగ్యరాజు ని కృష్ణా జిల్లా షూటింగ్ బాల్ సంఘం ఆధ్వర్యంలో సంఘ కార్యదర్శి గోగులమూడి విజయ్ కుమార్ సంఘ సభ్యులతో కలిసి ఘనంగా పుష్పగుచ్ఛమిచ్చి శాలువా కప్పి సత్కరించారు. కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ బొల్లెద్దు భాగ్యరాజు కరోనా వంటి ఆపద సమయంలో నిరుపేదలకు అన్నం పెట్టే కార్యక్రమాన్ని వారి మిత్రులు,శిష్య బృందం సహాయంతో నిర్వహించడం పట్ల ఆయన ఎంతోమంది ప్రముఖుల మన్ననలను పొందారని అన్నారు. నిర్విరామంగా సుమారు రెండు సంవత్సరాల నుండి సేవా విక్రమాలను నిర్వహిస్తూ ఎంతోమంది ఆకలి తీరుస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నటువంటి బొల్లెద్దు భాగ్యరాజుని సన్మానించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంటాన్స్ సీబీఎస్ఈ ప్రిన్సిపల్ అరుణ మేరీ, ఎన్టీఆర్ జిల్లా షూటింగ్ బాల్ సంఘ కోశాధికారి నసీమా, ఉపాధ్యక్షులు పోకతోట శివకృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకట్రావు, స్వామి, కవిత, శివ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని మహిళపై అత్యాచారం



**కృత్తివెన్ను,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** బంటుమిల్లి గ్రామంలో రాజీవ్ గాంధీ మార్కెట్ నందు 43 సంవత్సరాల మతిస్థిమితం లేని మహిళ తన తమ్ముడు మరదలతో కలిసి నివాసముంటున్నది. ఆమెను ఈనెల 26న ఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో ఆమెపై అత్యాచారం చేయగా సాయంత్రం ఇంటికి వచ్చిన ఆమె మరదలు తమ్ముడు చూసి మతిస్థిమితం లేని మహిళలకు రక్తస్రావం అవటంతో బందరులోని హాస్పిటల్ నందు చికిత్స చేయించుకుని తీసుకువచ్చిన అనంతరం రెండు రోజుల క్రితం ఆమె ఇంటి ప్రక్కన నివాసముండే కోనాల వెంకటేశ్వర రావు మతిస్థిమితం లేని మహిళను చూసి సైగలు చేస్తుండంగా ఆమె మరదలు చూసి గ్రామ పెద్దల ద్వారా అతనిని నిలదీయగా అతను మానభంగం చేసినట్లు ఒప్పుకున్నాడు. ఆమె మరదలు ఇచ్చిన రిపోర్టుపై బంటుమిల్లి ఎస్ఐ కేసు నమోదు చేసినారు పెడన సర్కిల్ ఇన్స్పెక్టర్ కే నాగేంద్ర ప్రసాద్ కేసు ధర్యాప్తు చేసి ముద్దాయిని గురువారం అరెస్టు చేసి బంటుమిల్లి కోర్టు నందు హాజరుపరచి రిమాండ్ నిమిత్తం బందరు సబ్ జైల్ కు తలించినట్లు పెడన సర్కిల్ ఇన్స్పెక్టర్ కే నాగేంద్ర ప్రసాద్ సమక్షంలో బంటుమిల్లి ఎస్ఐ జి. వాసు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో కాలవల్లో గుర్రపు డెక్క, పూడికతీత పనులు వేగవంతం

● ప్రధాన కాలవలో గుర్రపు డెక్క తొలగింపు పరిశీలించిన జనసేన నేతలు



**కోడూరు, ఆగష్టు 1 (వార్తాప్రభ) :** అవనిగడ్డ - కోడూరు ప్రధాన పంట కాలవలో గుర్రపు డెక్క తొలగింపు కార్యక్రమాన్ని కోడూరు మండల జనసేన పార్టీ నేతలు పరిశీలించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే శ్రీ డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ చొరవతో కోడూరు మండల వ్యాప్తంగా ఉన్న కాలవల్లో, డ్రైనేజీలో గుర్రపు డెక్క, పూడికతీత పనులను సంబంధిత శాఖ అధికారులు వేగంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. రైతాంగం సాగునీటి విషయంలో ఎక్కడా కూడా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో అవనిగడ్డ ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ కాలువల ప్రక్షాళన మొదలు పెట్టారని జనసేన నేతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాదుకు కోడూరు మండల రైతాంగం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు మర్రే గంగయ్య, కోడూరు టౌన్ పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు, పూతబోయిన కరుణకుమార్, పూత బోయన సాయి బాబు, మాజీ డిసి వైస్ చైర్మన్ కాగిత రామారావు, చందు రామాంజనేయులు కోట సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతా భరోసా కు చిహ్నం మన మురుగుల ప్రసాద్



**విస్సన్నపేట,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో మేజర్ పంచాయతీ పరిధిలో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో మలి విడత పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో టిడిపి యువనేత పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన మురుగుల ప్రసాద్ పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బాధ్యతా భరోసా అనేది టిడిపి జాతీయ అధ్యక్షులు నవ్యాంధ్ర మూడవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆయన ఆదేశిస్తే అల్లుకుపోయే నాలాంటి వాళ్లు ఎందరు ఎందరో ఉన్నారన్నారు. గ్రామాలే రాష్ట్ర అభివృద్ధికి పట్టుకొమ్మలు అన్న నానుడిని అనుసరించి గ్రామ స్థాయిలో రాబోయే పంచాయతీ ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ మహిళ అయినా జనరల్ అయినా టిడిపి గెలుపు జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. రిజర్వేషన్ మారితే టిడిపి పార్టీ ఖాతాలో విసన్నపేట మేజర్ గ్రామపంచాయతీ చేరేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. సుదీర్ఘకాలంగా మండలంలో చంద్రన్న జనరంజక పాలన అందుకునేందుకు వేలాది మంది ఎదురుచూస్తున్నారు అన్నారు. దేశ చరిత్రలో కనివిని ఎరుగని విధంగా నాలుగు వేల రూపాయలు పెన్షన్ అందిస్తున్న ముఖ్యమంత్రి మన చంద్రన్న మాత్రమే అని చెప్పారు. ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ ఆఫీసర్ రామకృష్ణ ,టిడిపి నాయకులు ఎస్ వెంకట ముత్యం ,పి రామకృష్ణ, మాధవరావు తదితరులు పాల్గొన్నారు

# అవ్వా తాతలను ఆత్మీయంగా పలకరించిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్

● కవులూరు,వెలగలేరు గ్రామాల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న వసంత





**జి.కొండూరు,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అవ్వ తాతలను ఆత్మీయంగా పలకరిస్తూ వారికి స్వయం గా తన చేతుల మీదుగా పెన్షన్ డబ్బు లు అందజేశారు.ఆయన గురువారం ఉదయం జి.కొండూరు మండలంలోని కవులూరు,వెలగలేరు గ్రామాల్లో ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడుతూ జి.కొండూరు మండల వ్యాప్తంగా 8728 మంది లబ్ధి దారులకు రూ.3,67,92,000లు అందజేస్తున్నట్లు వెల్లడించారు. వృద్ధులు, వితంతువులు, వైకల్యం, దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడిన వారి కష్టాలను తీర్చడానికి, గౌరవప్రదమైన జీవితాన్ని పొందేందుకు పింఛన్ అందజేత ఒక ప్రధాన సంక్షేమ చర్య అని అన్నారు.ముందుగా ఎమ్మెల్యే కవులూరు గ్రామంలో గంగానమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జువ్వా రాంబాబు,జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జి అక్కల రామ్మోహన్ రావు (గాంధీ), మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పజ్జూరు రవికుమార్, లంక రామకృష్ణ వరప్రసాద్,టీడీపీ సీనియర్ నాయకులు గరిమెళ్ళ గోపాలరావు, మంచినేని రాజశేఖర్, గ్రామ ప్రత్యేక అధికారి,ఎంఈఓ వీరస్వామి, గ్రామపంచాయతీ కార్యదర్శి ఐ రామచంద్రరావు,ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక పింఛన్లను అందించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**పెడన,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గంలో సామాజిక పింఛన్లను ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ గురువారం నాడు అందించారు.సచివాలయ సిబ్బంది తెల్లవారుజాము నుంచే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిద్రపోతున్న వారిని లేపి మరీ పింఛన్లను అందించడం విశేషం. ఎమ్మెల్యే కాగిత నియోజకవర్గంలోని ముంజులూరు పెడన ప్రాంతాల్లో పింఛన్లను అందించారు. ఆయనతోపాటు బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు బంటుమిల్లి మండల టిడిపి అధ్యక్షుడు కూనపరెడ్డి వీరబాబు పలువురు టిడిపి జనసేన బిజెపి నాయకులు కూడా ఉన్నారు

# ఏపీ ఎంపీఏ విస్తరణ కోసం కృషి చేస్తాం





**పెడన,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ మీడియా అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్( ఏపీ ఎంపీఏ ) మరింత విస్తరణ కోసం తాము కృషి చేస్తామని పెడన నియోజకవర్గం కమిటీ ఉపాధ్యక్షుడు సంకుల సురేష్ కార్యదర్శి తోకల సత్యనారాయణ అన్నారు.వీరిద్దరూ పదవులను స్వీకరించిన అనంతరం తమ అభిప్రాయాలను తెలిపారు. పదవులను అలంకారప్రాయంగా కాకుండా అవసరమైనప్పుడు పని చేయడం ద్వారా తమ సత్తా నిరూపించుకుంటామని చెప్పారు. నియోజకవర్గంలోని జర్నలిస్టుల సమస్యల ను జిల్లా రాష్ట్ర కమిటీల దృష్టికి తీసుకువెళతామని చెప్పారు. అర్హులైన వారందరికీ అక్రిడిటేషన్లతోపాటు ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.

# బియ్యం, కందిపప్పు ధరల తగ్గింపు..

● విక్రయ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి.

● ఇన్చార్జి తహశీల్దార్ సిహెచ్ ఎన్ ఎస్ కుమార్.



**చల్లపల్లి: అవనిగడ్డ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేసే క్రమంలో రైతు బజార్ ద్వారా అందిస్తున్న బియ్యము, కందిపప్పు ధరలను మరోసారి తగ్గించినట్లు చల్లపల్లి ఇంచార్జి తహసిల్దార్ సి. హెచ్.ఎన్.ఎస్.ఎస్. ఎస్.కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చల్లపల్లి రైతు బజారుతో పాటు గ్రామంలోని రిలయన్స్ స్మార్ట్ బజారులోని కౌంటర్ లో కూడా తగ్గింపు ధరలపై బియ్యము కందిపప్పు లభిస్తాయని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రెండోసారి తగ్గించిన ధరల నిర్ణయం ప్రకారం కందిపప్పు కిలో రూ.160కు బదులుగా ఇకనుంచి రూ.150కు అందిస్తారని తెలిపారు. రా రైస్ కిలో రూ.48కు బదులుగా రూ. 47కు అందిస్తారని తెలిపారు. స్టీమ్ రైస్ కిలో రూ.49కి బదులుగా రూ.48కు అందిస్తారని వివరించారు. ప్రజలు ఈ తగ్గింపు ధరల విక్రయ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి తహసిల్దార్ సూచించారు.

# 18 కోట్లతో నూజివీడు మామిడి మార్కెట్ కు మౌలిక సదుపాయాలు..

● రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారథి



**నూజివీడు,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** బుధవారం మధ్యాహ్నం మార్కెట్ యార్డులో ట్రేడర్స్ మరియు మార్కెటింక్ సిబ్బందితో రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ డిప్యూటీ ఎక్సిక్యూటివ్ ఇంజినీర్ మల్లేశ్వరరావుతో ప్లాన్ ఆఫ్ యాక్షన్ మరియు అంచనా విలువ యార్డు యొక్క డ్రాయింగ్ మ్యాప్ పరిశీలించిన మంత్రి మాట్లాడుతూ వచ్చే మామిడి సీజనకి పూర్తి మౌలిక సదుపాయాలతో కూడిన కూడిన మామిడి మార్కెట్ యార్డ్ ను అగ్రికల్చర్ మార్కెటింగ్ యార్డ్ కు అనుసంధానం చేస్తూ పూర్తి సదుపాయాలతో కూడిన యార్డును పూర్తి చేస్తామని తెలిపారు దేనియొక్క అంచనా విలువ సుమారు 18 కోట్లు ఉంటుందని తెలిపారు సుమారు 41 వేల మీటర్ల సువిశాలమైన మార్కెటింగ్ యార్డులో 2 షెడ్స్ మరియు మామిడి రైతులకు సదుపాయాల కోసం 70 షాప్స్ లారీ కాట,సి, సి, రోడ్లు, షెడ్స్, సకల సదుపాయాలతో నూజివీడు మామిడి మార్కెటింగ్ కు కావలసిన మౌలిక సదుపాయలన్ని రానున్న మామిడి సీజనకి పూర్తిచేస్తామని మంత్రి తెలియజేసారు తద్వారా నూజివీడు మామిడికి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మంచి ఖ్యాతి తద్వారా రైతులకు ఆర్థిక ఎదుగుదల మెరుగుపడుతుందని తెలిపారు ఈ యార్డు ద్వారా నూజివీడు పట్టణ మరియు ఈ ప్రాంత వాసులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఈ ప్రాంతములో ఎంతో మంది లేబర్ కూడా పనిచేసుకొనే అవకాశం కలుగుతుందని తద్వారా నూజివీడుకు ఆదాయం పెరిగి అభివృద్ధి పథంలో ముందుకెళుతుందని మంత్రివర్యులు తెలిపారు రైతుల యొక్క వాహనాలకు పార్కింగ్కు గాను ప్రత్యేక స్థలం కేటాయించి ఇస్తామని హామీ ఇచ్చారు గతంలో నున్న మార్కెట్ కు తీసుకొని వెళ్లే రైతులు ట్రేడర్స్ వచ్చే సీజన్ నుండి నూజివీడు యార్డుకు మామిడి తరలించి ఇక్కడే కొనుగోలు అమ్మకాలు నిర్వహించి మార్కెట్ అభివృద్ధి కి మరియు నూజివీడు అభివృద్ధి కి సహకరించాలని రైతులకు ట్రేడర్స్ కి చూసించారు వచ్చే సీజన్లో మామిడి మార్కెటింగ్ ఇక్కడి నుండే ప్రారంభిస్తే మరిన్ని గ్రాంట్లు తెచ్చి మరింత అభివృద్ధి చేసే బాధ్యత నాది అని హామీ ఇచ్చిన మంత్రివర్యులు ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ సెక్రటరీ యూ, మహాలక్ష్మి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లేశ్వరరావు, ఎ, ఈ, శ్రీనివాస్, ట్రేడర్స్ శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఏకత్వ పాఠశాల విద్యార్థులు ఎంపిక




**వీరులపాడు,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలోని ఏకత్వ సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థులు కె ధరణి, జి పూజిత, బి చైతన్య కుమార్, యూ రామ్ తేజ 7వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడపా నాగ సూర్యవతి గురువారం తెలిపారు. వీరు చిత్తూరు జిల్లాలో ఆగస్టు 10 11 వ తేదీలలో జరగబోయే రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో ఎన్టీఆర్ జిల్లా జట్టు తరుపు నుండి పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా సూర్యవతి మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ప్రాధాన్యతను ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వీరికి శిక్షణ ఇచ్చి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్న వ్యాయామ విద్య విభాగాధిపతి విజయ్ కుమార్ గోగులమూడి ని పాఠశాలలోని ఉపాధ్యాయులు, యాజమాన్యం ఎంతగానో అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్, డైరెక్టర్ మనోజ్ అమరనేని, వ్యాయామ ఉపాధ్యాయులు నాగమణి పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి తోడుగా తెదేపా



**వీరులపాడు,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** వైకాపా అస్తవ్యస్థ విధానాలతో బ్రతుకు భారంగా మారిన పేదవాడికి తోడుగా తెదేపా అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా ఫించను ధైర్యాన్ని ఇచ్చిందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. వీరులపాడు మండలం పొన్నవరం లో పలువురు లబ్ధిదారుల కు ఆమె ఫించను అందజేశారు. ఈ కార్యక్రమం లో తెదేపా నాయకులు పాల్గొన్నారు

# నూతన ఎమ్మార్వో కు శుభాకాంక్షలు తెలిపిన గ్రామీణ రేషన్ డీలర్ల నేత సి ఆనంద్



**ఎమ్మిగనూరు,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** నూతనంగా వచ్చిన ఎమ్మిగనూరు ఎమ్మార్వో శేషాపాని ని మర్యాదపూర్వకంగా కలిసిన రేషన్ డీలర్ల సంఘం ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాఅధ్యక్షులు సి ఆనంద్ మరియు రేషన్ డీలర్లు పాల్గొనడం జరిగింది అనంతరం ఎమ్మార్వో కి శాలువాతో సన్మానించి డీలర్లకు సంబంధించిన విషయాలు మరియు ఎండియూ ఆపరేటర్లకు సంబంధించిన విషయాలు చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గుడికల్ క్రాంతి, రాముడు రవికుమార్, వీరేష్, తిమ్మారెడ్డి,నారాయణ, కోశాధికారి గుమ్మల ప్రసాద్,మధు, షేక్ ,ఎర్రశీను,శీను, నర్సింహులు,ఎల్లప్ప తదితరులు పాల్గొనడం జరిగింది ఎమ్మార్వో మాట్లాడుతూ అందరికి అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# సమతా సైనిక్ దళ్ కర్నూలు జిల్లా నూతన కమిటీ ఎన్నిక




**ఎమ్మిగనూరు,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు పాలేటి మహేశ్వరరావ్ కార్యదర్శి పిల్లి సురేంద్ర బాబు ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా నూతన కమిటీ ని రాయలసీమ నాయకులు మల్లేష్ పరమేష్ ఆధ్వర్యంలో స్థానిక యెమ్మిగనూరు నియోజకవర్గం కుర్ణి కల్యాణమండపం లో ఏర్పాటు చేసిన సమావేశంలో అన్ని నియోజకవర్గల నుండి నాయకులను ఎన్నుకున్నారు. రంగయ్య గారు మాట్లాడుతూ సమతా సైనిక్ దళ్ లో పని చేసే ప్రతీ సైనికుడికి క్రమశిక్షణ అవసరమ్ అని తెలిపారు. రాబోయే రోజులలో అతి పెద్ద శక్తి గా ఆవిర్భవిస్తాం అని గ్రామ స్థాయి నుండి కమిటీ లను బలోపితం చేయాలని నాయకులు తెలిపారు. త్వరలో నియోజకవర్గ మండల కమిటీ లను ఏర్పాటు చేసుకోవాలని కార్యకర్తలకు తెలిపారు. జిల్లా అధ్యక్షులు గా పార్లపల్లి లక్ష్మణ్ జిల్లా కార్యదర్శి లు ఎరుకుల వీరేష్, బోయ గంగన్న, జిల్లా యూత్ వింగ్ అధ్యక్షులు నల్లన్న యూత్ వింగ్ కార్యదర్శి లు బలరాం రాముడు, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ పింజారి మస్తాన్, లక్ష్మీనారాయణ జిల్లా అధికార ప్రతినిధి మాల సంజీవ్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్, మాల రామాంజనేయులు ట్రెజరర్, వేముగోడు మధు జిల్లా ఎక్సక్యూటివ్ మెంబెర్, రమేష్, మహేష్ జిల్లా యూత్ వింగ్ అధికార ప్రతినిధులు గా నియమితులు అయినట్లు ప్రకటనలో తెలిపారు.



జుజ్జురు గ్రామంలోనీ ఉత్తర హరిజనవాడలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సిబ్బందితో పాటు ప్రజా ప్రతినిధులు, మాజీ సొసైటీ అధ్యక్షులు కాపా రాంబాబు అధికారులతో పాల్గొన్న చిత్రం

–వీరులపాడు,ఆగష్టు 1 (వార్తాప్రభ) :

# గుడివాడ మండల తాసిల్దార్ గా "రామకోటేశ్వరరావు..

● శుభాకాంక్షలు తెలిపిన రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు..



**గుడివాడ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** గుడివాడ మండల తాసిల్దార్ గా వి. రామకోటేశ్వరరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రామ కోటేశ్వరరావు రెవిన్యూ అధికారు లు, వీఆర్వోలు, ఉద్యోగులు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తాసిల్దార్ రామకోటేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ.. కృత్తివెన్ను తాసిల్దారుగా విధులు నిర్వహిస్తూ.. ఎన్నికల డిప్యూటేషన్ పై కాకినాడ జిల్లా, కరప మండలం వెళ్లినట్లు చెప్పారు. రెవెన్యూ అంశాలపై దృష్టి పెట్టి.. ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించడానికి ప్రాధాన్యత ఇస్తానని ఆయన అన్నారు. ముఖ్యంగా ఆర్ఓబి వంతెన, ఎన్ హెచ్ 216 రహదారి నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా దృష్టి పెడతారని రామకోటేశ్వరరావు అన్నారు. రెవెన్యూ డిటి బి.లోకరాజు, ఆర్.ఐ నాగబాబు, వీఆర్వోల సంఘం అధ్యక్ష కార్యదర్శులు గూడపాటి లక్ష్మణరావు, అనిల్ లు మరియు పలువురు ఉద్యోగులు నూతన తాసిల్దార్ కు శుభాకాంక్షలు చెప్పారు.

# కుష్టు వ్యాధి గ్రస్తులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన కలెక్టర్ చదలవాడ నాగరాణి

● లెప్రసీ కాలనీవాసులకు మౌలిక వసతులు మెరుగుపరచాలని ఆదేశం



**భీమవరం,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ప్రభుత్వం వయవృద్ధులు, దివ్యాంగులకు పెన్షన్ మొత్తాన్ని గణనీయంగా పెంచి ఆసరాగా నిలిచిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో రెండో నెల పింఛన్లు పంపిణీ తెల్లవారు జామునే ప్రారంభమై ముగింపుకు చేరుకుంది. గురువారం స్థానిక మారుతి నగర్ 7వ వార్డు లెప్రసీ కాలనీ నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో కుష్టు వ్యాధిగ్రస్తులకు, వయోవృద్ధులకు, దివ్యాంగులకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా పెన్షన్లను అందజేశారుజిల్లాలో 2,31,874 మంది పింఛన్ దారులకు రూ.97.26 కోట్లు అందజేయనున్నారు.

# డేటా ఎంట్రీ ఆపరేటర్ ట్రైనర్ పోస్టు కు దరఖాస్తులు ఆహ్వానం

**మైలవరం,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** స్థానిక డా.లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ (APSSDC) వారు నిర్వహిస్తున్న డొమెస్టిక్ బయోమెట్రిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సు కు ట్రైనర్ గా పనిచేయడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.ఇళ్ల రవి గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ పోస్ట్ కి పోస్ట్ గ్రాడ్యుయేట్ లో ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్,/ఎం బి ఎ /ఎం సి ఎ (M.Sc Computer Scinece/ MBA/MCA) విద్యార్హత కలిగి ఉండాలని తెలియజేశారు. అలాగే ఎం.ఎస్ ఆఫీస్ ( M.S OFFICE) నందు అనుభవం ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నా రు. ఆసక్తి గల అభ్యర్థులు కళాశాల పనిచేయు వేళలో వచ్చి దరఖాస్తు తోపాటు రెజ్యూమ్ అందజేయలని కోరారు. వివరాలకు 8247766718 నంబరును సంప్రదించాలన్నారు.



గుడివాడ పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ భూనీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు భక్తులు సమర్పించిన కానుకలను గురువారం గుడివాడ డివిజన్ దేవదాయ శాఖ తనిఖీ అధికారి వి.సుధాకర్ సమక్షమున దేవస్థానంలో గల మూడు హుండీ లను మరియు ఐదు తాత్కాలిక హుండిలను తెరిచి లెక్కించగా 5లక్షల 51వేల 95రూపాయలు ఆరు నెలల పది రోజుల్లో వచ్చినదని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి నటరాజన్ షణ్ముగం తెలిపారు. ఈ కార్యక్రమములో గుడివాడ పట్టణం కోలాట బృందం వారు మరియు భక్తులచే లెక్కించడం జరిగి ఉన్నదని షణ్ముగం పేర్కొన్నారు.

–గుడివాడ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :

# గుడివాడ పట్టణ వ్యాప్తంగా.. సామాజిక పెన్షన్ పంపిణీ పండుగ

● పెన్షన్ల పంపిణీ లో పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్లు అలాగే తెలుగుదేశం, జనసేన మరియు బిజేపీ పార్టీల నాయకులు మరియు సచివాలయం సిబ్బంది తదితరులు..









**గుడివాడ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ శాసనసభ్యులు వెనిగండ్ల రాము ఆదేశాల మేరకు నియోజకవర్గంలో తెల్లవారుజాము నుంచే పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పేదల ముఖంలో నవ్వు చూడాలని, వారి ఆర్థిక ఇబ్బందులు గట్టెక్కించాలనే ఉద్దేశంతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. వితంతు, వృద్ధాప్య, దివ్యాంగులకు ఆర్థిక భరోసా ఉండేలా పింఛన్లను పెంచినట్లు, ఆ మొత్తాన్ని సకాలంలో వారికి అందించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన మాట నిలబెట్టుకున్నారని పేర్కొన్నారు. 33 మరియు 4వ వార్డులలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు పాల్గొని, పెన్షన్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు నెరుసు చింతయ్య, వసంతవాడ దుర్గారావు, టిడిపి నాయకులు మిక్కిలినేని రమేష్, మున్సిపల్, సచివాలయం ఉద్యోగులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. రెండో వార్డులో మాజీ కౌన్సిలర్ పొట్లూరి కృష్ణారావు తదితరులు.. ఏడవ వార్డు కొత్తపేటలో ఉదయం 6 గంటలకు వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు పులపా మహేష్ మాట్లాడుతూ ఓటమి ప్రభుత్వంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే 30వ వార్డులో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు దేవాది నాగేశ్వరరావు, మజ్జాడ నాగేశ్వరరావు, వంగపండు ఆదినారాయణ, టెక్కలి నాగరాజు, దత్తి రామారావు లు పాల్గొనడం జరిగింది. పెన్షన్ పంపిణీ లో భాగంగా 19వ వార్డులో 252 పెన్షన్లకు గాను 250 పెన్షన్లు పంచడం జరిగిందని వార్డు నాయకులు పంచుమర్తి.. పేర్కొన్నారు. 10వ వార్డులో నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సర్కార్ గారి కుమారుడు షేక్ జునేద్ పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. మూడో వార్డులో జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అడుసుమిల్లి శ్రీనివాసరావు, బిజెపీ నాయకులు అంగడాల సతీష్.. లు 13వ వార్డు నందు నాయకులు మెరుగు మోజెష్, రెడ్డి షణ్ముగం, తొమ్మిదో వార్డులో పొగిరి రమణ, వసంత కుమార్ లు వంగపండు నారాయణ, 12వ వార్డు పరిధిలో షేక్ రబ్బాని., 33వ వార్డు ఫించన్ పంపిణి కార్యక్రమంలో కోడూరి ప్రభు, మూడెడ్ల శ్రీధర్ లు 28వ వార్డులో ఎన్టీఆర్ భరోసా ఫించన్లు కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తో కలిసి పాల్గొన్న 28వ వార్డు తెలుగుదేశం నాయకులు కొడాలి రాజా తదితరులు, 20వ వార్డులో.. వార్డు సెక్రటరీస్.. 17వ వార్డులో వార్డు టిడిపి నాయకులు మరీదు రోహిత్ మరియు 12 వార్డు పరిధిలో షేక్ ఇబ్రహీం, నాలుగవ వార్డులో బిజెవైఎం కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు కొత్త కిరణ్ కుమార్ (బిజెపి) మరియు 21వ వార్డు. మందపాడు లో భాగ్యరాజు తదితరులు ఇంటింటికి వెళ్ళి ఫించన్ ఇవ్వడం జరిగింది. అలాగే 5వ వార్డులో తుమ్మల సుబ్బారావు తదితరులు.. అలాగే 25వ వార్డులో.. మరియు 18వ వార్డులో టిడిపి అధ్యక్షుడు అల్లాడి శ్రీనివాసరావు లతో పాటు సచివాలయ సిబ్బంది మరియు విఅర్వో శ్రీనివాసరావు తదితరులు పాల్గొనడం జరిగింది. 26 వ వార్డు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం లో వాడు నాయకులు నీరుడు సురేష్ సచివాలయం సిబ్బంది పాల్గొనగా.. 294 పెన్షన్లు ఇవ్వడం జరిగింది. అలాగే 11వ వార్డు నందు సచివాలయ సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసినట్లు తెలుగుదేశం నాయకులు తెలియజేశారు.

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం

● మచిలీపట్నం పార్లమెంటు కన్వీనర్ సూరే గాంధీ..



**గుడివాడ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** గురువారం ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ సమంజసమే అని అది ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం ఉప కులాలకు రిజర్వేషన్లు వర్గీకరించే విసులుపాటు రాష్ట్రాలకు సుప్రీంకోర్టు అప్పగిస్తూ ఒక చారిత్రాత్మకమైన తీర్పుని ఇచ్చిందని దీనిని భారతీయ జనతా పార్టీ సమర్థిస్తుందని మచిలీపట్నం పార్లమెంటు కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ) హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్లను ఉపకులాలవారీగా వర్గీకరించేందుకు జాతీయ స్థాయిలో భారతీయ జనతా పార్టీ సుముఖంగా ఉందని దానికి ఉదాహరణ తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటన చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని ఈ తీర్పు ద్వారా రిజర్వేషన్ పొందలేని అనేక ఉపకులాలకు పొందే అవకాశం కలిగిందని వీటిని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని కోరారు. దీనికి భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని స్పష్టం చేశారు.

# కార్యకర్తలు ఎవరు అధైర్య పడొద్దు.. ప్రజా గొంతుకై ప్రజల కోసం పని చేద్దాం

● మాజీ సీఎం జగన్ ను కలిసిన మెండా.. గుడివాడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిస్థితులపై చర్చించిన మాజీ సీ.ఎం...



**గుడివాడ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** గురు వారం వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని తాడేపల్లి లోని నివాసంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెండా చంద్రపాల్ మర్యాదపూర్వకంగా కలిశారు. గుడివాడలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల బాగోగుల గురించి అడిగి తెలుసుకున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.. ఈ సందర్భంగా గుడివాడలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను జగన్మోహన్ రెడ్డి కి రాష్ట్ర ఎస్సీ విభాగం జనరల్ సెక్రెటరీ మెండా చంద్రపాల్ వివరించారు. కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఎవరు అధైర్యపడోద్దని, జగన్ అన్నారు రాష్ట్ర పరిస్థితులను కేంద్రానికి తెలియజేశానని ,ప్రజా గొంతుకై ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని, చంద్రపాల్ కి మాజీ సీఎం జగన్ సూచించారు.

# కులమత రాజకీయాలకతీతంగా ఎన్ఆర్ఐ గిరి వితరణ



**విస్సన్నపేట ,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో సి ఎస్ ఐ టౌన్ చర్చి నిర్మాణమునకు ఎన్ఆర్ఐ గిరి లక్ష రూపాయలు వితరణ అందించారు. ఎన్నికల సమయంలో టిడిపి జనసేన బిజెపి పార్టీల కూటమి అభ్యర్థులు ఎంపీ కేశినేని చిన్ని, తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులుగా కొలికిపూడి శ్రీనివాసరావుల గెలుపుకు మద్దతు ఇవ్వవలసిందని ఆనాడు కోరినప్పుడు చర్చి పెద్దలు తమ చర్చికి ఆర్థిక చేయూత ఇవ్వాలని విజ్ఞప్తి చేయడంతో పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత హామీ నెరవేరుస్తానని ఆనాడు ఇచ్చిన మాటకు కట్టుబడి నేడు వితరణ అందించడం పట్ల దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా కలుగజేయాలని చర్చి పెద్దలు ప్రార్థన జరిపారు. తొలుత ఆయనకు పట్టు శాలువాతో ఘన సన్మానం నిర్వహించారు .ఇటీవల ఆర్యవైశ్య ప్రముఖుడు అనుమోలు శివబాజీ 50వేల రూపాయలు అందించినందుకు కూడా వారి కుటుంబ సభ్యులకు వారి ఆర్థిక ఎదుగుదలకు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు బాగుండాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు నెక్కలపు శ్రీనివాసరావు( దాబా శ్రీను) , రాయల సుబ్బారావు అనుమోలు శివ బాజీ పల్లెపా%శీ% రాంబాబు, సుధాకర్ వడ్లమూడి చంటి, ముత్తంశెట్టి వంశీ, కొంగల శ్రీను మురుగుల ప్రసాద్ నవీన్ భూషణం చర్చి నిర్మాణ పెద్దలు గోపాలుడు ఇమ్మానియేల్ రామారావు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# కృత్తివెన్ను పల్లెపాలెం లో తల్లి పాలు వారోత్సవాలు



**కృత్తివెన్ను,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను పంచాయతీ పరిధిలోని కృత్తివెన్ను పల్లెపాలెం లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను గురు వారం ప్రారంభించారు. ఈ వారోత్సవాలు ఆగస్టు 1 నుండి 7,తేదీ వరకు ప్రపంచ వ్యాప్తంగా ఈ తల్లి పాల వారోత్సవాలు ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించన్నా ట్టులు ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్యామల గౌరి తెలిపారు గర్భవతులకు బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను గురించి తెలియచేశారు బిడ్డ పుట్టగానే గంటలోపు వచ్చే పాలను ముర్రుపాలు అని అంటారుఅని . ఈ ముర్రుపాలు పుట్టి న బిడ్డ తాగడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందాని . బిడ్డకు ఆరు నెలలు నిండే వరకు తల్లిపాలు మాత్రమే పట్టించాలి. ఏ ఇతర ద్రవపదార్థాలు గానీ ,ఘన పదార్థాలు గానీ బిడ్డకు ఇవ్వరాదు అని తల్లులందరకు తెలియ చేశారు ఈ కార్యక్రమంలో గర్భవతులు బాలింతలు పిల్లల తల్లులు, అంగన్వాడీ టీచర్లు వరలక్ష్మి, గోపి లక్ష్మి, రత్న, విజయనిర్మల ,మరియ కుమారి, రాజేశ్వరి ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో నిలుస్తా...

- కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ..



**కాకినాడ రూరల్,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ప్రజలకు నిస్వార్థ సేవలు అందించి ప్రజలు అభిమానిగా నిలుస్తానని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. రూరల్ మండలం ఇంద్రపాలెం గ్రామం పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి కళ్యాణ మండపంలో కాకినాడ రూరల్ జనసేన పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ దంపతులకు ఘన సత్కారం అందజేశారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ పార్టీలకు, కులామతాలకు ఆస్కారం లేకుండా అభివృద్దే అజెం డా గా పని చేస్తానని తెలిపారు. అధికారం, పదవులు శాశ్వతం కాదని ప్రజలకు చేసిన మంచి పనులే పదికాలాలు పాటు నిలుస్తాయని తెలిపారు. తన 30 ఏళ్ళ రాజకీయ చరిత్రలో ఏనాడు పదవులు కోసం ఆరాటం పడలేదని తెలిపారు. అధికారం, పదవి లేకపోయినా ప్రజల మనిషిగా సేవలు అందించడం జరిగిందని తెలిపారు. తనను అభిమానించి ఎమ్మెల్యేగా చేసిన ప్రజల అభి మానాన్ని, గౌరవాన్ని కాపాడుకుంటూ ప్రజలు, అభిమానుల గుండెల్లో నిలిచే విధంగా పనిచేస్తా నని తెలిపారు. అనంతరం రూరల్ జనసేన పార్టీ మండల కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు చెప్పారు.

# ఉదయం 6 గంటలకే అవ్వ, తాతల ఇంటికి వెళ్లి పింఛన్ పంపిణీ

- అసాధ్యమనుకున్న పింఛన్ల పంపిణీనీ సుసాధ్యం చేసి చూపించిన చంద్రబాబు : - పొట్టేలి మోహన్ కృష్ణ యాదవ్



**తిరుపతి,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసి పేద వారికి ఆసరాగా నిలుస్తోందని, ఎక్కడ చూసినా అధికారులు లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఉదయాన్నే పెన్షన్లు పంపిణీ ఇస్తున్నారని ప్రభుత్వం పట్ల పెన్షన్ లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని నిరాశ్రయులకు పెన్షన్ పంపిణీ చేయడం ఆనందాన్ని కలిగించిందని తిరుపతి రూరల్ మండలం రామాంజుపల్లి టిడిపి సీనియర్ నాయకులు పొట్టేలి మోహన్ కృష్ణ యాదవ్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండవ నెల పింఛన్లను గురువారం ఉదయం 6 గంటల నుంచే లబ్ధిదారులకు అందించే కార్యక్రమంలో భాగంగా తిరుపతి రూరల్ మండలం రామాంజుపల్లి గ్రామపంచాయతీలో టిడిపి సీనియర్ నాయకులు పొట్టేలి మోహన్ కృష్ణ యాదవ్ గ్రామంలోని టిడిపి నాయకులు, సచివాలయం అధికారులతో కలిసి పంచాయతీలోని లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు పొట్టేలి మోహన్ కృష్ణ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అడ్డగోలు పాలనతో చేసిన అప్పులు ఒక పక్క భయపెడుతున్నా, ఇచ్చిన మాటకు కట్టుబడి పెంచి అందిస్తున్నమని గుర్తు చేశారు. వాలంటీర్లు లేకపోతే ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం సాధ్యం కాదన్న విషయాన్ని, సుసాధ్యం చేస్తూ కేవలం రెండు రోజులలోనే 100% లబ్ధి దారులకు పింఛన్లు అందించి ఇది మాటలు పభుత్వం కాదు చేతల పభుత్వమని నిరూపించినట్లు చెప్పారు. ఎన్టీఆర్ పెన్షన్ భరోసా 99 శాతం పూర్తి చేసినట్లు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధి, ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ఆశయం, అధికారుల సహకారం కలగలిపి సామాజిక పింఛన్ల పంపిణీని విజయవంతంగా నిర్వహించ గలిగామని పొట్టేలి మోహన్ కృష్ణ అన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభి షేకం చేశారు .ఈ కార్యక్రమంలో పంచాయతీలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, కూటమి పార్టీల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన వరికూటి నాగభూషణం



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం నూతన తహసీల్దార్ గా వరికూటి నాగభూషణం గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. తహసీల్దార్ ల బదిలీలలో భాగంగా ఆయన పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలు నుంచి బదిలీ పై బాపులపాడుకు వచ్చారు. ఆయన గతంలో ఇక్కడ ఆర్ ఐ గా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమున్నతమైన సేవలు అందిస్తానని నాగభూషణం ఈ సందర్భంగా చెప్పారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం గుడివాడ ఆర్ డి ఓ , కృష్ణా జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎం ఆర్ ఓ ను కార్యాలయ సిబ్బంది కలసి పుష్ప గుచ్చాలను అందించి స్వాగతం పలికారు.

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం-చాట్ల వీరాస్వామి

- సుప్రీంకోర్టు తీర్పు పై హర్షం వ్యక్తం చేసిన మాదిగ సామాజికవర్గీయులు





**మైలవరం,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని విశ్రాంత బి.సి సంక్షేమ అధికారి చాట్ల వీరాస్వామి అన్నారు. మైలవరం పట్టణంలో దళిత చైతన్య వేదిక వద్ద దళిత మాదిగ సామాజిక వర్గీయులు డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు గురువారం పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరాస్వామి మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా చేస్తున్న ఉద్యమం ఎట్టకేలకు ఫలించిందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తాను రాసిన రాజ్యాంగంలో పొందుపరిచారో ఆ ప్రకారము అన్ని కులాలు వర్గాలలో ఉన్న వెనుకబడిన వారికి అందరికీ ఫలాలు అందాలని, అభివృద్ధి చెందాలని ఆశించారన్నారు. గత 30 సంవత్సరాల నుంచి అలుపెరగని పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకుడు మందా కృష్ణ మాదిగ కి అభినందనలు తెలియచేశారు. ఈ ఉద్యమంలో పాల్గొని ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ సాధనకై ప్రాణాలర్పించిన ప్రతి ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలకి ఈ ఫలితాలు అంకితం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ తీర్పు రావటానికి ప్రత్యక్షంగానూ, పరోక్షంగాను సహకరించిన ప్రతి నాయకులకు, అధికారులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం భారతదేశ అత్యున్నత న్యాయస్థానమై న సుప్రీంకోర్టు ఎస్సీ, ఎస్టీ కులాల వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడాన్ని హర్షిస్తూ దళిత సామాజిక వర్గీయులు స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు డి.బాలకృష్ణ ,బి.యోహాను పి.పాపారావు , పి.శ్రీను, ఎన్. భార్గవ్, తొమ్మండ్రు యేసు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పుకు హర్షం వ్యక్తం చేసిన మాదిగలు



**తొర్రూర్,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల సుదీర్ఘ ఉద్యమ పోరాటా ఫలితంగా భారతదేశ అత్యున్నత న్యాయస్థానం ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ పై మాదిగలు అడిగే రిజర్వేషన్ న్యాయబద్ధమైనది అని సంచలన తీర్పు ఇవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ తీర్పును స్వాగతిస్తూ ఎమ్మార్పీఎస్ ఎంఈఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం నుండి బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వరకు ఎమ్మార్పీఎస్ ఎం ఈ ఎఫ్ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించి గాంధీ సెంటర్లో బాణాసంచా కాల్చి మాదిగలు సుప్రీంకోర్టు తీర్పుకు హర్షం వ్యక్తం చేశారు. గురువారంఈ సందర్భంగా ఎం వి ఎఫ్ రాష్ట్ర నాయకులు సోమారపు అవిలయ్య మాదిగ మహంకాళి బుచ్చయ్య మాదిగ మాట్లాడుతూ 30 ఏళ్ల మాదిగల సుదీర్ఘ పోరాటం ఫలితంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మాదిగ జాతికే దేశంలో ఒక శుభ సూచికమన్నారు. దేశంలోనే అణగారినకులాలు వాటి ఉపకులాలు 70 ఏళ్లుగా ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా వెనుకబడిపోయాయని, అలాంటి అణగారిని బతుకుల్లో వెలుగులు నింపాలని 1994 జులై 7న మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని ఏర్పరచి మాదిగలను మాదిగ ఉపకులాలను చైతన్యపరిచి ఏబిసిడి వర్గీకరణ మాదిగల ఏకైక లక్ష్యంగా గత 30 ఏళ్లుగా అనేక పోరాటాలు చేసి మాదిగ బిడ్డలు ఏబిసిడి వర్గీకరణ కోసం వారు అమూల్యమైన ప్రాణాలు అర్పించడం జరిగిందన్నారు. ఆనాడు ఉద్యమ సందర్భంలో అధికారంలో ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయిన నారా చంద్రబాబునాయుడు ఏ బి సి డి వర్గీకరణకు అనుకూలించి రాష్ట్రపతి ద్వారా ఆమోదింపజేసి 2000 సంవత్సరం నుండి 2004 వరకు నాలుగేళ్లు రిజర్వేషన్లు అమలు చేయడం జరిగిందని, ఆ రిజర్వేషన్ అమలు చేయడం మూలంగా మాదిగలు మాదిగ ఉపకులాలు 25 వేల మంది ఉద్యోగం సంపాదించడం జరిగిందన్నారు. అనంతరం రాష్ట్రంలో ఉన్న మాలలు వర్గీకరణను అడ్డుకొని రాజకీయ అండదండలతో దాదాపు 20 సంవత్సరాలు రిజర్వేషన్ సుప్రీం కోర్టులో అడ్డుకొని మాదిగలకు మాదిగ ఉపకులాలకు తీవ్ర అన్యాయం చేయడం జరిగిందన్నారు. అనంతరం 20 ఏళ్లుగా సుప్రీంకోర్టులో ఏబిసిడి వర్గీకరణ పై ఏడుగురి జడ్జిలతో కూడిన కమిటీని ఏర్పరిచి విచారణ చేపట్టి మాదిగల ఏబిసిడి వర్గీకరణ న్యాయబద్ధమైనదేనని ధర్మసనం తీర్పు వెలుపరచడం జరిగిందని వారి పేర్కొన్నారు. ఇది యావత్ మాదిగ జాతి గర్వించే విషయం అన్నారు. ఈ తీర్పుతో దేశంలోనే మాదిగలకు సామాజిక న్యాయం చేకూర్చిందని వారు గుర్తు చేశారు. ఏబిసిడి వర్గీకరణ అమలుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ సాక్షిగా అమలు చేస్తానని ప్రకటించడం ముఖ్యమంత్రి ని మాదిగలు అభినందిస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ సీనియర్ నాయకులు దిలీప్ మాదిగ జిల్లా కోఆర్డినేటర్ నకరకంటి వెంకన్న మాదిగ తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పంతం సురేందర్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ సీనియర్ నాయకులు రాయిశెట్టి ఉపేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బచ్చలి వెంకన్న మాదిగ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తలారి అశోక్ మాదిగ నాయకులు మందయాక మల్లు మాదిగ ధర్మారం మహేందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా వైఎస్ఆర్సీపీ..



**జగ్గయ్యపేట,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** కార్యకర్తలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని మాజీ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో జగ్గయ్యపేట పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వత్సవాయి మండలం, లింగాల గ్రామ సచివాలయ కన్వీనర్ అంబోజి వెంకటకృష్ణ మృతి చెందారు. ఈ మేరకు సచివాలయ కన్వీనర్లకు భీమా సదుపాయం కల్పించడంతో మృతుడు అంబోజీ కృష్ణ కుటుంబాన్ని ఆదుకునేందుకు మాజీ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను చేసిన కృషి ఫలితంగా 5 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. ఈ సంద్భంగా పార్టీ కేంద్ర కార్యాలయం నుండి మంజూరైన ఐదు లక్షల భీమా చెక్కును గురువారం పట్టణంలోని సామినేని ఉదయభాను స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో మృతుడు అంబోజీ కృష్ణ కుటుంబ సభ్యులకు ఉదయభాను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ ను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర



**జగ్గయ్యపేట,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** పట్టణంలో అన్న క్యాంటీన్ ఆధునీకరణ పనులను మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ నెల 15 వ తారీఖున అన్న క్యాంటీన్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించ బోతున్నదని పనులు వేగవంతంగా పూర్తి చేయాలని,వేగవంతంగా పూర్తి చేయడం మాత్రమే కాకుండా పనులు నాణ్యత గా ఉండాలని అధికారులను ఆదేశించారు, 15 వ తారీఖున ప్రారంభోత్సవం ఉన్నది కాబట్టి వారం రోజుల ముందే పూర్తి స్థాయిలో పనులు పూర్తి అవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి,గొట్టే నాగరాజు,సంగేపు బుజ్జి, ఇర్రీ నరసింహారావు,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తే సహించేది లేదు -మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర



**జగ్గయ్యపేట,ఆగష్టు 1 (వార్తాప్రభ) :**పట్టణంలోని టిడ్కో గృహాలకు వెళ్లే దారిలో స్థల వివాదం సృష్టించి ఆ స్థలం నాది అని ఒక అజ్ఞాత వ్యక్తి రోడ్డుకు అడ్డంగా గుంటను త్రవ్వి అధికారులును ఇబ్బంది పెడుతున్న విషయం తెలుసుకొని టిడ్కో గృహాలకు వెళ్లి పరిస్థితిని పరిశీలించారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ స్థలానికి సంబంధించి వివాదం ఏమైనా ఉంటే కోర్టులో పరీక్షించుకోవాలని ఇష్టరాజ్యంగా ఇలా గుంటను త్రవ్వి ప్రజలకు ఉపయోగపడే పనులకు ఆటంకం కలిగిస్తే కఠినమైన చర్యలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ శివ కోటేశ్వరరావు, టౌన్ సర్వేయర్ విశ్వనాథ్, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇనాం భూములను సమస్యలు పరిష్కరించాలని చంద్రబాబు నాయుడు కి తాతయ్య వినతి

- ముఖ్యమంత్రి ని కలిసిన ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్



**జగ్గయ్యపేట,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** నియోజకవర్గంలో సుమారు 1100 ఎకరాల ఇనాం భూముల సమస్యను పరిష్కరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య విన్నవించారు. బుధవారం సచివాలయంలో ము ఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కలిసి ఆయన వినత పత్రం అందజేశారు. జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలోని పలువురి భూములు స్థలాలు ఇనాం భూములుగా గుర్తించి నిషేధిత జాబితాలో చేర్చి ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. దీనివల్ల క్రయవిక్రయాలు జరగకపోవడంతో పాటు నివాసాలు నిర్మించుకోవడానికి లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని వినతిపత్రం ద్వారా తెలిపారు. ఈ భూములు సుమారు 70 సంవత్సరాల వారు అనుభవిస్తున్నారు. కావున నిషేధిత భూముల జాబితా నుండి తొలగించి ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే రాజగోపాల్ పేర్కొన్నారు.

# వత్సవాయి మండలంలో ఐదుగురు బెల్ట్ షాపు నిర్వాహకులకు లక్ష రూపాయలు భారీ జరిమానా



**వత్సవాయి,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** మండలంలో పోలంపల్లి గ్రామంలో నిరంతరము తీవ్రం ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకుంటూ అత్యంత సమస్యాత్మకంగా ఉన్న ఈ గ్రామంలో బెల్ట్ షాపు నిర్వాహకులపై స్పెషల్ అండ్ ఫోర్స్ మెంట్ బ్యూరో స్టేషన్, జగ్గయ్యపేట వారు ఉక్కు పాదం మోపారు. ఈ గ్రామం లో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న 8 మంది పాత నేరస్తులపై స్థానిక వత్సవాయి తాసిల్దారు వారి కోర్టులో బైండోవర్ కేసులు నమోదు చేయడం. వారు భవిష్యత్తులో బెల్ట్ షాపులు నిర్వహించమని తమ సత్ప్రవర్తన గురించి హామీ ఇస్తూ బాండ్లు రాయడం జరిగింది. అయితే ఇటీవల తమ యొక్క సత్ప్రవర్తన బాండ్లను ఉల్లంఘించి గ్రామంలో తిరిగి బెల్టు షాపులు నిర్వహిస్తూ వాటి ద్వారా అక్రమ మద్యం అమ్ముతూ గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులకు కారణమవుతున్న నలుగురు వ్యక్తులు మన్నే నరసింహారావు, ఎర్రం రామారావు, పెంటేల రమణ, ఎర్రం నాగేశ్వరరావు పై ఇటీవల స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్, జగ్గయ్యపేట వారు కేసులు నమోదు చేయడం జరిగింది మరియు గతంలో తాను సత్ప్రవర్తన కొరకు ఇచ్చిన బాండును ఉల్లంఘిస్తూ భీమవరం గ్రామంలో గల వివిధ బెల్ట్ షాపులకు తెలంగాణ మద్యం సరఫరా చేస్తూ ఇటీవల పట్టుబడిన నేమాల అజయ్ కుమార్ అనే వ్యక్తిని సైతం వత్సవాయి తాసిల్దారు వారి కోర్టులో హాజరుపరచడం జరిగింది. ఈ నేపథ్యంలో ఈ ఐదుగురి వ్యక్తులకు ఒక్కొక్కరికి 20 వేలు చొప్పున మొత్తం లక్ష రూపాయలు జరిమానా విధించడం జరిగినది. వీరిలో మన్నే నరసింహారావు మరియు ఎర్రం రామారావు అనే వ్యక్తులు ఒక్కొక్కరు 20000 చొప్పున మొత్తం 40 వేల రూపాయలు గురువారం చెల్లించడం జరిగింది. మిగిలిన వారి నుండి కూడా త్వరలో జరిమానా వసూలు చేయడం జరుగుతుంది. గ్రామాలలో బెల్ట్ షాపును నిర్వహిస్తూ ఉద్రిక్త పరిస్థితులకు కారణమవుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని జగ్గయ్యపేట స్పెషల్ అండ్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఎస్ మణికంఠ రెడ్డి తెలియజేశారు.

# జగ్గయ్యపేట ఊర చెరువు బ్యూటీఫికేషన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** పట్టణంలో గల ఊర చెరువును మునిసిపల్ శాఖ మరియు ఇరిగేషన్ శాఖ అధికారులు మరియు నాయకులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య , మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర రావు పరిశీలించారు. దీనిలో భాగంగా ఎర్ర కాలువ ద్వారా చెరువులోకి వచ్చే నీటిని రాకుండా ఆపివేయడం వలన చెరువులో పూర్తిస్థాయిలో నీటిమట్టం పడిపోవడం జరుగుతుందని అదేవిధంగా వేపల వాగు ద్వారా చెరువులోకి వచ్చే నీటిని డైవర్షన్ చేసి బయటకు తరలించడం వలన చెరువు కింద ఉన్న ఆయకట్టు రైతులు సాగునీరు లేక పంటలను వేసుకోకుండా ఉండటం జరిగిందని దీనిపై మున్సిపల్ శాఖ ఇరిగేషన్ శాఖ వారితో సమావేశం ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో చెరువులోకి నీరు వచ్చే విధంగా ఏర్పాటు చేసి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని అధికారులకు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ఆదేశాలు జారీ చేశారు.

# తల్లిపాలపై తల్లులకు అవగాహన కార్యక్రమం




**అనుమసముద్రంపేట,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** మండలంలోని గుంపర్లపాడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లీ పాల వారోత్సవాలును డాక్టర్ సుధీర్ కుమార్ ఆర్బిఎస్కే, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ దివ్య, ఫ్లోరోసిస్ కన్సల్టెన్సీ మెడికల్ ఆఫీసర్, తిరుమల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారిని కే. నాగ వినుత, ఆధ్వర్యంలో నిర్వహించారు. తల్లి పాలు ముఖ్యత్వం పై తల్లులకు అవగాహన కల్పించారు. అలాగే గుంపర్లపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో జాతీయ ఫ్లోరోసిస్ నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఫ్లోరోసిస్ పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వి. సలోమి, ఆరోగ్య పర్యవేక్షకురాలు ఎ.మంజుల, ఎల్ హెచ్ పి సిహెచ్. శిరీష, సచివాలయం ఏఎన్ఎం, యు. పోలిరెడ్డి ఆరోగ్య కార్యకర్త, ఆశ కార్యకర్తలు,పాల్గొన్నారు.

# బోనాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన "భేరి"



**హైదరాబాద్,ఆగష్టు 1 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో శ్రీ శ్రీ శ్రీ భగవతి రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ ఆలయం వద్ద బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి ఒడిబియ్యం నైవేద్యంగా చేసి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ సమక్షంలో రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్దలు యువజనులు కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ఆ అమ్మవారి కరుణ కృపాకటాక్షాలు కాలనీ ప్రజల అందరిపై ఉండాలని కాలనీ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో హాయిగా ఉండేలా దీవించమని ఆ అమ్మవారిని కోరుకున్నారు కార్యక్రమంలో చందానగర్ పోలీస్ సిబ్బంది ఎస్సై నాగేశ్వరరావు సాయిబాబా ఆలయ ప్రధాన అర్చకులు రాఘవేంద్ర శర్మ, కే నరసింహ యాదవ్, కావాటి చంద్రశేఖర్ యాదవ్, రాయుడు, రవి నాయక్, కే రాము యాదవ్, యూత్ ప్రధాన కార్యదర్శి డీజే భవన్, సత్తెమ్మ, మని మేఘమాల జయ రెడ్డి, రాధా రాణి రెడ్డి, లాల్ రెడ్డి అంజిరెడ్డి, గారెల వెంకటేశు ముదిరాజ్, తెలుగు సుభాష్ ముదిరాజ్, దొండ రవి నాయక్, నగేష్ నాయక్, నరేష్ నాయక్, సురేష్ నాయక్, గంగమ్మ, లవణ చారి, భరత్, అశోక్, మరియు కాలనీ పెద్దలు మహిళలు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.



డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ గుప్తాకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన మొహమ్మద్ నూరుద్దీన్ ఫారుక్, జవహర్ నగర్ కోఆప్షన్ సభ్యులు

-జవహర్ నగర్,ఆగష్టు 1 (వార్తాప్రభ) :

